శాంతినికేతన ప్రాముఖ్యం
—2-వ పేజీ

భారతదేశంలో అశాంతి
ఆర్థర్‌మూర్ అభిప్రాయం
—4-వ పేజీ

ఆంధ్రపత్రిక.

నెహ్రూ రక్తవిరాళం
—3-వ పేజీ

ముస్లిం ఉద్యోగులకు
ఉన్నతాధికారి హితవు
—4-వ పేజీ

316674

The Andhra Patrika, Madras. } Regd. No. 1118. Vol 32. TUESDAY. 25th December, 1945. No. 222. వెల ఒకఅణా. {Founder : K. Nageswara Rao

బ్రెటన్ వుడ్స్ ఒడంబడికకు భారతప్రభుత్వ అంగీకారం

గాంధీ-కేసీ సంప్రదింపులఫలితం

మహాత్ముడు బెంగాలులో ఉండగానే రాజకీయఖైదీలువిడుదలకావచ్చును

జనవరిమధ్యలో వైస్రాయి - గాంధీ సమావేశం

జరుగునని ఊహలు

కలకత్తా, డిసెంబరు 23: నిన్న జరిగిన గాంధీ-కేసీ సమావేశాన్ని గురించి యిలా తెలుస్తున్నది: ఈ మాసారంభంలో వీ రుభయులూ నాలుగుసార్లు కలుసుకొని మాట్లాడు కున్నప్పటి విషయాలు కొన్ని విశదపరుచు కుంటానికేగాక ముఖ్యంగా నిన్న కలుసుకున్నట్లు తెలుస్తున్నది. గాంధీజీ మిడ్నాపూరు నుంచి జనవరి 4 కు తిరిగి వచ్చినతర్వాత వీ రుభయులూ తిరిగి కలుసుకో వచ్చునని తెలిసిన వాళ్లు అంటున్నారు.

జనవరినెల మధ్యలో వైస్రాయి వేవెలు గాంధీ మహాత్ముని కలకత్తాలోనే తిరిగి కలుసుకొని మాట్లాడవచ్చునని తెలుస్తున్నట్లుగా నేటి హిందుస్తాన్ స్టాండర్డు పత్రిక వ్రాస్తూ యిలా తెలుపుతున్నది.

బెంగాల్ గవర్నరుతో గాంధీజీ మాట్లాడిరప్పుడు బెంగాలులో నున్న అనేక రాజకీయ ఖైదీలను విడుదల చేయగోరినట్లు తెలుస్తున్నది. గాంధీ కేసీ సమావేశాలు యింకా యింకా జరుగుననీ, జనవరి మూడోవారంలో గాంధీజీ బెంగాలు నుంచి వెళ్లి పోయేలోపల యీ విషయమై ఫలితాలు కనబడుననీ సంగతులు తెలిసిన వారు అంటున్నారు.

శరత్బోసు మంతనం

శరచ్చంద్రబోసు నేడు మరల గాంధీజీని సోదేపూరులో దర్శించి రెండుగంటల సేపు ముచ్చటించాడు. వీరుభయులూ ముచ్చటించుకోవడానికి యిది మూడోసారి. మొత్తం ఆరుగంటలసేపు మాట్లాడారు.

సాహెబ్నగర్ కస్తూర్బా శిక్షాశిబిరం నుంచి 30 మందివచ్చి ప్రొద్దున కలుసుకోగా గాంధీజీ అరగంటసేపు మాట్లాడారు.

వంగరాష్ట్ర కాంగ్రెసుసంఘసభ్యులూ వర్కర్లూ 200 మంది గాంధిజీని దర్శించి గంటపైచిలుక్కు సంభాషించారు.

వంగకాంగ్రెసు సంఘాధ్యక్షు, కార్యవర్గులు సురేంద్ర మోహనఘోష్, కాళీపాద ముఖర్జీప్రభృతుల సమక్షంలో హిందుస్తాన్ మజ్దూర్ సంఘవర్కర్లు 250 మంతో గాంధీజీ యిష్టాగోష్ఠి జరిపారు. నేడు కలకత్తా మేయరున్నూ విశ్వనాథ్ దాసున్నూ గాంధీజీ దర్శనం చేశారు.

గాంధీజీ కార్యక్రమం

గాంధీజీ కలకత్తానుంచి 25 న మిడ్నాపూరు సంచారానికై బయలుదేరి తిరిగి జనవరి 4 న వస్తారు. ప్రత్యేకం గవర్నమెంటువారిచ్చిన లాంచిలో కలకత్తా పోర్టునుంచి బయలుదేరి డయమండుహార్బరుకువెళ్లి రెండుగంటలసేపుండి అక్కడనుంచి మిడ్నాపూరు జిల్లాలోని మహిషాదళం వెళ్లి 30 వరకు అక్కడ నుంటారు. ఆపైన కాంటాయికి వెళ్లి జనవరి 2 వరకూ ఉండి కాళీనగరం జేరి పడవలో కలకత్తాకు జనవరి 4 న వస్తారు. మిడ్నాపూరుజిల్లాలో తుపానువల్ల ధ్వంసమైన ప్రాంతాలను గాంధీజీ చూస్తారు. అన్నిచోట్లా సభలు యేర్పాటైనవి.

పాకిస్థాన్ ప్రతికూలురచర్య

రేపు మధ్యాహ్నం ఒంటిగంటకు సోదేపూరు ఆశ్రమంలో గాంధీజీ బసవద్ద పికెటింగు ప్రారంభమగునని ఆలిండియా ఆంటి పాకిస్థాన్ ఫ్రంట్ కార్యదర్శి తట్టేగారు ప్రకటిస్తున్నారు. మంగళవారం కూడా పికెటింగు చేస్తారు. బెంగాలును నాశం చేయడానికి బెంగాలు శత్రువులు పన్నిన కుట్రలో గాంధీజీ కలిపాడనీ, గాంధీజీ ముందు బెంగాలు హిందువులు కమ్యూనల్ ఎవార్డు అంటే తమకుగల విరోధమును తెలపటం అమర్యాద కాదనీ తట్టేగారు తెలుపుతున్నారు.

లండన్లో 'హైదరాబాద్' అల్లాఉద్దీన్ బేరాలు

బందరు రేవు విషయమై క్రిప్స్‌తో సంభాషణ

లండన్, డిసెంబర్ 21: ఖాన్ బహదూర్ అల్లాఉద్దీన్ హైదరాబాదు పౌరిగ్రామికులలో ప్రముఖుడు. తనకుఉన్న ఫాక్టరీలకూ, కొత్తగా కట్టతలిచిన ఫాక్టరీలకూ యంత్ర పరికరాలను కొనేనిమిత్తం ఈయన ఈమధ్య లండన్ వెళ్ళాడు.

ఓడరవాణా సౌకర్యంలభించి, సరుకులు సత్వరం వచ్చేఅవకాశం ఉండేట్లయితే, ఈయన అక్కడ 10 లక్షలపౌన్లు విలువచేసే పరికరాలకు ఆర్డర్లు ఇవ్వనున్నాడు.

మొదట్లో బ్రిటన్‌నుంచి సరుకు రవాణా చాలా కష్టమనిపించినందున అమెరికాలోగానీ, స్విట్జర్లాండులోగానీ చేరం ఇద్దామని అనుకొన్నాడు. కాని నిన్న నాట్రేడ్ బోర్డు అధ్యక్షుడైన సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌ను కలుసుకొన్నమీదట ఆ అభిప్రాయం మార్చుకున్నాడు. ఆయనకు కావలసిన సరుకును వీలైనంత త్వరలో రవాణాచేయడానికి శాయశక్తులా తోడ్పడుతానని క్రిప్స్ హామీ ఇచ్చాడట.

ఖా. బ. అల్లా ఉద్దీన్ షీట్‌గ్లాస్, ప్లాస్టిక్స్, బైసికిళ్లు, మోటారు బస్సులు, రేడియోసెట్లు, టెక్స్‌టయిల్స్, రిఫ్రిజిరేటర్లు, కేమికల్స్, స్టార్చి కొంటున్నాడు.

మచిలీపట్నంరేవును హైదరాబాదుకు ఇస్తే తమ పరిశ్రమల అభివృద్ధికి చాలా తోడ్పడుతుందనికూడా ఖాన్‌బహదూర్ అల్లాఉద్దీన్ క్రిప్సుతో మాట్లాడుతూ అన్నాడట. (గ్లోబ్)

శాసనసభల సంప్రతింపనందుకు కారణముల వివరణ

ప్రయోజనముల గురించి ప్రభుత్వప్రచారం

27వ తేదీ వాషింగ్టన్‌లో ఇండియాఏజెంట్ జనరల్ సంతకంచేస్తాడు

న్యూఢిల్లీ, డిసెంబరు 24: బ్రిటన్ వుడ్సు వొప్పందమును అంగీకరించుటకు భారతప్రభుత్వము నిశ్చయించినది. తదనుగుణముగ అంగీకారపత్రంపై భారతప్రభుత్వం తరపున సంతకముచేయవలసిందిగ వాషింగుటనులోని ఇండియా ఏజెంటు జనరల్‌ను ఆదేశించింది.

లోగడ ఆర్థికసభ్యులు గావించిన వాగ్దానములకు భిన్నముగ, భారతశాసన సభాభిప్రాయమును తెలుసుకొనక ఈవిధముగ ప్రభుత్వము నిశ్చయించుటకు గల కారణములను వివరిస్తూ ఇండియాప్రభుత్వ మువారొక దీర్ఘప్రకటనమును చేసినారు.

స్థాపక సభ్యత్వము భారతదేశమునకు లభించవలెనన్న ఇంటర్నేషనల్ బాంకు, ఇంటర్నేషనల్ మానిటరీఫండు, రెంటిమీదా ఈ నెల 31 వ తేదీలోగా సంతకములు చేయవలసియున్నదనీ, గడువు హెచ్చించవలసిందిగా ఇండియాప్రభుత్వము కోరియున్నదనూ అది సాధ్యపడలేదనీ, ఈలోపున భారతశాసనసభాభిప్రాయమును తెలుసుకొనుట సాధ్యముగాక పోయినదనీ ఈ ప్రకటన తెలుపుతూఉంది. స్థాపక సభ్యులకు ప్రత్యేక సౌకర్యము లున్నవనీ భారతదేశము ఈ విధంగా సభ్యత్వమును పొందుటద్వారా డైరెక్టర్ స్థానమును సంపాదించ గలుగుతున్నదనీ అధికారప్రకటన వివరించింది.

(2-వ పేజీ చూడుడు)

దూర, మధ్యప్రాచ్యాలలో రష్యా అవలంబించే విధానాలలో తేడా

అమెరికాకు అనుకూలం: బ్రిటన్‌కు ప్రతికూలం

లండన్, డిసెంబరు 23: తూర్పు మధ్యధరాప్రాంతంలోనూ, మధ్యప్రాచ్యంలోనూ తన ప్రాపకం అధికం చేసుకోవాలని రష్యా చేస్తున్న ప్రయత్నం విదేశాంగ మంత్రుల సమావేశంలో ఒక గడ్డు సమస్యగా పరిణమించిందని లండన్ 'సండే అబ్జర్వర్' పత్రికా రాజకీయ విలేఖరి వ్రాశాడు.

దూరప్రాచ్య సమస్యల సందర్భంలో అమెరికా యెడల కనపరుస్తున్న రాజీదృక్పథం, బ్రిటిషువారి ప్రసక్తి ఉన్న మధ్యప్రాచ్యంలో కనుపరుస్తున్న ముందంజ విధానం ముందు మరుగున పడిపోయింది. అని అతడు వ్రాశాడు.

మధ్యప్రాచ్యంలో రష్యా విధానం కటువైనది అనేదే శిర్షికకింద అతడు ఇల్లా వ్రాశాడు: మాస్కో సమావేశం ప్రారంభం కావడంతోడనే దూరప్రాచ్యంలో చైనా అంతర్యుద్ధం చల్లబడడం వగైరా జరిగాయి. మధ్యధరియా విషయంలో అదివరకున్న ఆందోళన

(2 వ పేజీ చూడుడు)

"తియ్యటి కబుర్లతో తృప్తిపడేరోజులుకావు'

పార్లమెంటరీరాయబారం: డా॥ పట్టాభి వ్యాఖ్య

బెజవాడ, డిసెంబరు 23: 'తాత మనమలను పిలిచి పప్పు బెల్లాలు, అప్పచ్చీ చేతిలో బెట్టి సంతృప్తిపరచినట్లుగా భారతదేశం విషయంలో ఇంగ్లాండు ప్రవర్తించబోతే, భారతదేశం సంతృప్తిపడదు సుమా' అని బ్రిటిషు పార్లమెంటరీ రాయబారాన్ని డా॥పట్టాభి వ్యాఖ్యానిస్తున్నారు.

డా॥ పట్టాభి సీతారామయ్యపంతులు గారు ఇలా కూడా తెలియజేస్తున్నారు: "లార్డు మన్‌స్టర్‌మాస బాగా తెలిసినవాడే. 1943-44 లో కామన్సుసభలో భారతదేశ ప్రసక్తి వచ్చినప్పుడల్లా ఆయన అమెరికా 'హిస్‌మాస్టర్స్‌వాయిస్' లావంతపలికినవాడే. ఈ విధంగా రాజకీయ జోలపాటలుపాడి నిద్రపుచ్చే రోజులు గతించిపోయినవి. భారత జాతీయతకు ఏనాడో మెజారిటీ వచ్చినది. ఈ లాలనలకు, పాలనలకు, తియ్యటి కబుర్లకు పద్దుమణిగి దశాబ్దాలిపోయింది.

బ్రిటిషువారు కాలహరణానికి, తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నారని గమనించగానే భారతదేశం స్వాతంత్ర్య సాధనకై కాలుదువ్వుతుంది; పోరాడుతుంది."

సాంబమూర్తిగారు శాసనసభకు నిలవరు

మావ్లంకర్‌కు వ్రాసిన లేఖ సారాంశం

రాజమండ్రి, డిసెంబరు 23: మద్రాసు అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు బులుసు సాంబమూర్తిగారు రానున్న రాష్ట్రఎన్నికలలో అభ్యర్థిగా నిల్వజాలరు.

వచ్చే ఎన్నికలలో మీరు పోటీచేస్తారా అని ప్రశ్నిస్తూ బొంబాయి అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు మావ్లంకరుగారు సాంబమూర్తిగారికి ఒక లేఖవ్రాశారు. ఆ లేఖకు సమాధానంవ్రాస్తూ, తాను పోటీచేయబోవడం లేదని తెలియజేశారు.

మద్రాసు శాసనసభలకు పోటీ చేసే స్త్రీలు దరఖాస్తు రుసుము రు 10 లు చెల్లిస్తే చాలనని రాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ నిర్ణయించింది,

ఉ. విశాఖడి. ఎం. ఒ. ఆఫీసు

మద్రాస్, డిసెంబరు 24:

విశాఖజిల్లా సర్జనుకార్యాలయం విశాఖపట్నంనుండి శ్రీకాకుళానికి మార్చవలసిందిగా ప్రభుత్వంవారు లోగడ ఉత్తరువు చేసియు యుండిరి. అది జనవరి 1 వ తేదీ నుండి అమలుజరుగవలసింది. కాని శ్రీకాకుళంలో భవనాలు లభించుట ఆలస్యమగుచున్నందున, యీ ఉత్తరువు అమలుజరుపుటకు యింకొకనెల అదనంగా గడువొసంగినట్లు రూఢిగ తెలియుచున్నది.

ఆంధ్రపార్లమెంటరీబోర్డువారి సంచారం

చెన్నపురి, డిసెంబరు 24:

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డువారు జనవరి 6 తే అనంతపురం, 7 బళ్లారి, 8 కర్నూలు, 10 కడప, 11 చిత్తూరు జిల్లాలలో రాష్ట్ర శాసనసభల అభ్యర్థుల నిర్ణయించటానికి సంచారం చెయ్యనున్నారని జిల్లా సంఘాలకు ఆం. రా. కాం. సంఘ కార్యదర్శి కళా వెంకట్రావుగారు సర్క్యులరు జారీ చేశారు.

ఈలోపున ఆయా జిల్లాసంఘాలు సమావేశమై బోర్డువారు అక్కడికి వచ్చినప్పుడు పాల్గొనటానికి తమ ప్రతినిధిగా పార్లమెంటరీబోర్డుకు ఒక మెంబరును ఎన్నుకొని రాష్ట్రసంఘం బెజవాడకు తెలుపవలెననీ, ఇంకా యెన్నికలతేదీ లెప్పుడో ప్రభుత్వంవారు ప్రచురించలేదు. కాబట్టి జనవరి 15 దాకా అభ్యర్థుల సిఫార్సులు పూర్తికావని సెంట్రల్ పార్లమెంటరీ బోర్డుకు తెలిపినామనిగూడా సర్క్యులరులో తెలియచేశారు.

ఏషియా సమస్థాయితప్పితే లోకశాంతి నిలవదు

హిందూమహాసముద్రముపై రష్యా చూపు

లండన్, డిసెంబరు 20: ఇరాన్ విషయంలో రష్యా వైఖరిని చూసి భీతావహులైన పరిశీలకులు, రష్యా దక్షిణ దిశగా తన రాజ్యాన్ని విస్తరించుకుంటున్నదనీ, హిందూమహాసముద్రము మీద దూపుపెట్టు కున్నదనీ భావిస్తున్నారని 'డెయిలీమెయిల్' లో ఆలెగ్జాండర్ క్లిఫ్టన్ వ్రాశాడు. (గ్లోబ్)

పాట్నా, డిసెంబరు 23: తన తండ్రి శ్రాద్ధకర్మలు చేయగలందులకు గానూ డాక్టర్ రామమనోహర్ లోహియాను విడుదలచేయవలసిందని కోరుతూ లోహియా సోదరులు రాజప్రతినిధికి తంతి ఇచ్చారు.

చైనా ఇండియా దేశాల అన్యోన్యకర్తవ్యము

జవాహర్లాల్ నెహ్రూ భవిష్యాలోచన

శాంతినికేతనం డిసెంబరు 23:"భారతదేశంలో, చీనాలో, ఆగ్నేయాసియాలో సమస్థాయి తప్పియుండేవరకూ శాంతి చిరంతనమై మన్నదని నా గాఢాభిప్రాయము" అని జవాహర్లాల్ నెహ్రూ గారు నేడు చీనా-హిందు కల్చరల్ సొసైటీ వార్షిక మహాసభకు అధ్యక్షత వహించి ఉపన్యసిస్తూ యిలా చెప్పారు:

"చీనా, ఇండియా, ఆగ్నేయేషియా దేశాలు ఒక్కటిగా నిలిచి సంస్కృతి విషయాలలోనే కాక ఆర్థిక విషయాలలో కూడా కలుపుగోలుగా మెలగాలి. ఈ దేశాలు అన్యోన్య సాహచర్య మనస్సమాధానములు సాధించుకోనంతవరకు పాశ్చాత్య రాజ్యాల ఉద్ధతిని అరికట్టలేము. లోకగతి యీ రోజుల్లో వడివడిగా మారిపోతున్నది. ఇలా యిలా జరగబోతుందని చెప్పటం కెత్రి. కాని ఒకటిమాత్ర మందరికీ తెలుసు. మరో యుద్ధం మరింత పెద్దపెట్టున వస్తూందనే సూచనలు విజేతజాతుల్లోనే తోస్తున్నవని అందరికీ తెలుసు. ఇండియాలోనూ చైనాలోనూ, ఒకమాదిరి సంకులంలో ఉంటున్నాము. చైనాలో అది అంతర్యుద్ధంగా తేలింది. ఇండియాలో క్లేశం పొదుకో ఉన్నది. మనప్రజలలోనే గల విభేదాలవల్ల లోకంమీద మన శక్తి ప్రభావం ప్రసరించక బలహీనమౌతున్నది. ఇపుడు యుద్ధం అయిపోయిందికనుక చైనా ఇండియా దేశాలు రెండూ లోక వ్యవహారాలలో అధికంగా పాల్గొనేభాగ్యముండాలి. యుద్ధంలో ఎలాగో శాంతి కాలంలోనూ అలాగే అంత ప్రధానంగా నూ ప్రవర్తించాలని పాశ్చాత్యదేశాలకేకం చైనాకేని మాస్తున్నవి. కనుకనే నేను యిప్పుడు చైనాలోని అంతర్గతక్లేశ కష్టాలను చూచి వ్యథపడుతున్నాను." చైనా విజయవంతంగా కడదేరినందుకు సంతసిస్తూ చాంకైషేకు నాయకత్వాన చైనా ఏకం కావలెనని కోరుతూ సొసైటీవారు చైనాకు పంపిన సందేశంలో ఏకీభవిస్తూ తనూ అలాగే ఆశిస్తున్నానని నెహ్రూ అన్నాడు. చైనా భవితవ్యాన్ని తీర్చి దిద్దటానికి చాంకైషేకుకుగల హక్కేమిటని సవాలు చేసే విమర్శకులు లేకపోలేదు గాని యిప్పట్లో చైనాను అల్లకల్లోలంనుంచి ఉద్ధరించగల నాయకుడు చాంకైషేకు ఒక్కడేనని నెహ్రూ తెలిపాడు.

పరస్పర లాభానికేగాక లోకశ్రేయస్సుకోసమైనూడా చైనా భారతదేశాలు సన్నిహితమై యుండగలవని నెహ్రూ ఆశ తెలిపాడు. ఈ రెండుదేశాల లోటుబాట్లు యేవైనప్పటికీ పాశ్చాత్యలోకంలో లేని గుణ లక్షణాలు కొన్ని చైనా ఇండియాల్లో కానవస్తున్నవి. పోయిన యుద్ధం మగిసేముందు బ్రహ్మాండమైన శక్తులు ఆటంబాంబు రూపేణ జైటకు యెగిరిపడినవి. ఇందువల్ల కొన్ని జాతులకు బలాధిక్యత కలిగింది. కాని అందుసలన కలకాలమూ ఏషియాదేశాలపై తమ సంకల్పాన్ని విధించగలమని ఆ యా జాతులవారు భావిస్తే అది భ్రమఅవుతుంది. లోకశాంతి నభిలషించేవారు యే రాజ్యానికీ పరాక్రమణ పాబ్యం లేకుండా అట్టి

2 వ పేజీ చూడుడు

అమెరికాప్రతినిధులకు స్టాలిన్ దర్శనం

క్రిస్మస్‌నాడుకూడ విదేశాంగ మంత్రుల సమావేశం

లండన్, డిసెంబర్ 23: జనరలిస్సిమూ స్టాలిన్ ఇవ్వాళ అమెరికా రాజ్యాంగ కార్యదర్శి బిర్నెస్‌కీ, మాస్కోలోని అమెరికా రాయబారి ఆవెరాల్ హారిమన్‌కి దర్శన మిచ్చాడు. ఆ సందర్భంలో సోవియట్ విదేశాంగమంత్రి మాలటావ్ కూడా అక్కడ ఉన్నాడు.

విదేశాంగమంత్రులు ముగ్గురూ ఇవ్వాళ రెండుగంటలసేపు ఇష్టాగోష్ఠి సమావేశం జరిపి, రేపు మళ్లీ సమావేశం కావడానికి నిశ్చయించుకున్నారు. క్రిస్మస్‌కి మాస్కోలో సెలవులేదు. కనుక వీరు ఆ రోజున కూడా మామూలుగా సమావేశమౌతారనే తెలుస్తోంది.

ఈ సాయంత్రం విదేశాంగమంత్రులు ముగ్గురూ మొదటిసారిగా బహిరంగానికి వచ్చారు. ఒక ప్రదర్శనం చూడడానికి వచ్చారు. ప్రజలు ఈ ముగ్గురినీ చూసి హర్షధ్వానాలు చేశారు.

టెహరాన్‌కు 75 మైళ్లలో సోవియట్ టాంకులు

'తిరుగుబాటుదారు'ల కోరికలను మన్నింప ఇరాన్ ప్రధాని సంసిద్ధత

టెహరాన్, డిసెంబరు 23: సాయుధులకు పౌరులు, రష్యన్ టాంకులు ఇదటికి దక్షిణంగా 75 మైళ్ళదూరంలోఉన్న గార్మ్సారద్ద ఉన్నట్లు ఫర్షియన్ సైనిక శాఖకు చెందిన గూఢచారులు తెలుపుతూ ఉన్నారు. ఈ వార్తను పత్రికా విలేఖరులకు తెలుపుతూ రెడ్ సైనిక కేంద్రం సంగతి తమకు ఇంకా తెలియదనీ అజెర్బయిజాన్‌లోని ఇతర సైనిక స్థావరాలన్నీ క్రాంతికారుల వశమైనవని చెప్పినారు.

మజ్లీస్ సభ్యులు సయ్యద్ జియా నిన్నను పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ రెండువారాల్లో మజాందరాన్‌లోనూ తిరుగుబాటు ప్రారంభం అవుతుందని చెప్పారు.

బడ్జెట్‌ను చర్చించడానికి నేడు ఇరాన్ మంత్రివర్గం సమావేశమైంది. కానిసరువారు ముజరిగిన మంత్రివర్గం నియామకం గురించి నిర్ణయించలేదు. ఇప్పుడు దేశీయశాఖకు ఇద్దరు మంత్రులున్నారు.

బర్తరపు అయిన మంత్రి ఫతీమీ తాను రాజీనామా ఇవ్వనని ప్రధానమంత్రి కితనను బర్తరపు చేసే అధికారంలేదని, మొత్తం మంత్రివర్గం అంతా రాజీనామా పెట్టవలసిందే నని అన్నాడు. పార్లమెంటరీ సభ్యులందరు, ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు.

క్రాంతికారుల కోర్కెలు మన్నించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాన మంత్రి అమీన్ రాయబారికి తెలిపాడు.

కొత్తగా ఏర్పడ్డ జాతీయ ప్రభుత్వాన్ని అజర్బయిజాన్ ప్రజలు హర్షిస్తున్నట్లు టాస్ వీడియో తెలుపుతూ ఉంది.

రష్యాకోరికలను టర్కీ మన్నించదు

అవసరమైతే యుద్ధానికి సిద్ధమని ప్రకటన

ఇస్తాన్‌బుల్, డిసెంబరు 24: నల్లసముద్రం కోస్తాపైంట రష్యా కొంత భూభాగమును కోరే పక్షంలో టర్కీ యుద్ధమునకైనా సిద్ధమౌనుగాని, రష్యా కోరికను మన్నించదని టర్కిష్ అధికార, అనధికార వర్గములు నిస్పష్టంగా ప్రకటించుచున్నవి. రష్యా కోరికల యెడ అన్ని వర్గములవారు తమ నిరసనమును ప్రకటించుచున్నారు.

బ్రిటన్‌కు ఋణం

వాషింగ్టన్, డిసెంబరు 23: బ్రిటన్‌కు అమెరికా అప్పు ఇవ్వవలెను అనే విషయం ప్రభుత్వం ఈ అప్పు ఇవ్వజాలదని అమెరికన్ ప్రజలు వేలాదిగ ప్రభుత్వమునకు లేఖలు వ్రాస్తున్నారు. ప్రజాభిప్రాయాన్ని సమీక్షించేందుకు మార్గాలను అన్వేషించుటకు ప్రభుత్వాధికారులు సమావేశములు జరుపుతూ ఉన్నారు.

అభినందనములు

సుఖకరమైన క్రిస్టమస్
కొరకు విశ్వర్యదాయకమైన
నూతన సంవత్సరము కొరకు
మా అభినందనములు.

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్,
కాలికట్.

మానవుల, ఆరోగ్యము సౌఖ్యము

ఆహా; ప్రేమయా! ఈ దౌర్భాగ్య స్థితిని తుదముట్టించుటకు మన మిద్దరము కలిసి దృఢ నిశ్చయము చేసికొన్న యెడల! మానవుడా! ఏల నిరాశజెందెదవు? ఇచట డాక్టరు నారూ వున్నాడు.

భగ్నమైన నీ జీవిత సౌఖ్యమును అతడు తిరిగిసమకూర్చగలడు. తిరిగి మీకు యౌవన శక్తి చేకూరి జీవిత సౌఖ్యము ననుభవింపగలరు.

డాక్టర్ నారు. ప్రపంచఖ్యాతి జెందిన సెక్సు స్పెషలిస్టు. మీకు అందుబాటులో మద్రాసున వున్నాడు. మీరు దాంపత్య సౌఖ్య మనుభవింపలేక తీరరాని వ్యాధితో బాధపడుచున్నయెడల ఇపుడే వచ్చి డాక్టరు నారూను సంప్రదించుడు. ఎటువంటి వ్యాధియైనను ఆధునికశాస్త్రవిజ్ఞానము కుదుర్చగలదు. డాక్టరు నారు, సెక్సోలజిస్టు, "నారూస్ హాస్పిటల్" 24, బ్రాడ్వే, మద్రాసు. మరియు 233, అవెన్యూ రోడ్డు, (సిటి మార్కెట్ సైడ్) బెంగుళూరు సిటీ. సంప్రదించు వేళలు: ఉ॥ 8 మొదలు 12 గం॥ల వరకు. సా॥ 3 మొదలు రా॥ 7 గం॥ లవరకు. ఆదివారాలు శలవురోజులు సహా ప్రతిరోజు ఆస్పత్రి తెరచియుంచబడును. పోస్టుద్వారా సంప్రదించుటకు రుసుము రు 2/-లు. డబ్బు మనియార్డరు ద్వారాగాని ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను. మామూలు రుసుములేని జాబులు పరిగణింపబడవు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

బెల్లము సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ షాపులకు 1946-వ సం॥ జనవరి, ఫిబ్రవరి నెలలలో రెండుమాసములు బెల్లము సప్లయి చేయుటకు దినుస సంతకము చేసినవారిచేత, టెండర్లు తీసుకొనబడును.

మొత్తము కావలసినది 8,000 యింపీరియల్ మణుగులు. ఈ మొత్తము చిత్తూరు, బళ్లారి సివిల్ జిల్లాలలో ఒక్కొక జిల్లానుండి 4,000 యింపీరియల్ మణుగుల వంతున దినుస తెల్పిన ప్రకారము డెలివరి చేయవలెను.

1-వ లాటు చిత్తూరు, బళ్లారి జిల్లాలలో ఒక్కొక్క జిల్లానుండి 2,000 యింపీరియల్ మణుగులు 20-1-1946 తేదీలోగా డెలివరీ చేయవలెను.

అటుపిమ్మట చేయవలసిన డెలివరీల తేదీలు గెలుపొందిన టెండరుదారునకు దరిమిలా తెలియజేయబడును.

బెల్లము చెమ్మగా వుండకూడదు. శుభ్రముగా వుండవలెను. సుంద్రపని ముద్దలుగా గాని, చతురశ్రపు ముద్దలుగా గాని వుండి స్టూకములో 2 వీశలకు మించకుండా వుండవలెను. ధర రెండు నెలలకు ఒకే మాదిరిగా వుండి, ఒక వీశ, లేక, 3½ పౌనుల ఒక్కొక యూనిటుకు, రాయపురం, రైల్వే స్టేషనుకు డిపోకు ఉచితముగా డెలివరీ యిచ్చునట్లు, అమ్మకము పన్ను, గోనెల ఖరీదు చేర్చి తెలుపవలెను.

సప్లయి చేయదలచిన బెల్లము మచ్చు 6 పౌనులకు తక్కువ కాకుండ, టెండరు ముగింపు తేదీలోగా దినుస సంతకము చేసినవారికి చేరులాగున పంపవలెను. టెండర్లు 4-1-46 తేది సాయంత్రము 3 గంటలకు ముగింపబడును. ఆధరలు అంగీకారమునకు 15-1-46 తేదివరకు పెట్టియుంచవలెను.

ధరావతుక్రింద రు 250/-లు మద్రాసు పోర్టు ట్రస్టు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పే మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద చెల్లించి వారి ఆఫీసు రశీదును ప్రతి టెండరులో జతపరచి పంపవలెను. ఈ మొత్తము వాపసు చేయబడును. గెలుపొందిన టెండరుదారు కంట్రాక్టును సక్రమముగా నిర్వహించుటకుగాను లోగడ చెల్లించిన ధరావతు మొత్తమునకు తోడు రు 1,000/- ల నగదు సెక్యూరిటీ చెల్లించవలెను. దీనిపై వడ్డీలేదు.

చెక్కులుగాని డిమాండు డ్రాఫ్టులుగాని అంగీకరింపబడవు.

దీనికి వేరే టెండరు ఫారము నిర్ణయింపబడలేదు. టెండరుదార్లు తమ టెండర్లను సాధారణపు జాబులలో పంపుకొనవచ్చును.

తప్పక టెండరుగాని మరి దేటెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత ఈ రైల్వేవారికి లేదు. మరియు అవసరమైనచో కంట్రాక్టు కొంత భాగమునకే యిచ్చుటకు వారుహక్కు కలిగియున్నారు.

Park Town Madras 21—12—45. } Dy. General Manager. (Grainshops.)

సిగరెట్లు యేజన్సీ

మా చౌకసిగరెట్లకు యేజంట్లు కావలెను. ఆకర్షణీయమయిన సరళమగు షరతులు. ప్యాకింగు పోస్టేజికి రు. 0-15-0 ముందుగా పంపినచో నాంపిల్సు పంపబడును.

FEDERAL CIGARETTE CO., LAHORE.

గంటల పంచాంగం

పార్థివ సం॥ మార్గశిర బ॥ సప్తమి 1945 సం॥ డిశం 25 మంగళవారం

మం॥ వ తె 3-19 పూర్వ వ 12-24 వర్జ్యం రా 8-4 మొ 9-46 కు.

బ॥ అష్టమి డిశం 26 బుధవారం

బు॥ అ తె 4-34 ఉ॥ వ 1-55 వర్జ్యం రా 11-0 మొ 12-43 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ మార్గశిర బ॥ సప్తమి మంగళవారము

అనవసరము

తమిళరాష్ట్రి కాంగ్రెసు వాదులలో ఏర్పడిన విభేదములను దిద్ది సామరస్యభావమును కుదుర్చ అ. భా. కాం. కార్యవర్గమువారి చే పంపబడిన శ్రీ అసఫాలీగారిని కలిసికొన మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు సంఘమువారు ఒక సమావేశము నేర్పాటుచేసిరి. శ్రీ అసఫాలీగారి రాయబారము యొక్క ప్రసక్తి, ఫలితము, ప్రధానముగా తమిళరాష్ట్రి కాంగ్రెసు వారికి సంబంధించిన వైనప్పటికీ, ప్రభుత్వపరిపాలన రీత్యా చెన్న రాష్ట్రము ప్రస్తుతము, బహుభాషలతో కూడిన సమష్టిరాష్ట్రము అయిన కారణమువల్ల రాష్ట్రములోని తమిళేతర కాంగ్రెసు సంఘములు, ప్రముఖులు, ఆసక్తితో గమనించెదరని శ్రీ బచ్చు జగన్నాథదాసుగారు చెప్పిరి. ఆ విధముగ చెప్పుటలో శ్రీ దాసుగారు బహు సంఖ్యాకుల మనోగతాభిప్రాయమును వెల్లడించిరనుటకు సందేహములేదు. ఈ సందర్భమును పురస్కరించుకొని భారత స్వాతంత్ర్య ప్రాప్తితోపాటు భాషాప్రయుక్త సూత్రముల ననుసరించి తృప్తికరముగా రాష్ట్రముల పునఃఏర్పాటు జరుగ గలదను ఆశను కూడ జగన్నాథదాసుగారు వెలిబుచ్చిరి. భాషాప్రయుక్తరాష్ట్రి నిర్మాణమునుగురించి నాటిసభలో శ్రీ దాసుగారు ఏదో మాటవరుసకు చెప్పిరి. గాని ప్రచారము నిమిత్తము చెప్పలేదు దానిని పెద్ద అవసరసమస్యగా వర్ణించి, తక్షణ పరిష్కారమును వేక్షించుచున్నట్లును సూచించలేదు. శ్రీ అసఫాలీగారు, ఈ ప్రాంతమునకు నూతనులగుటచేతనూ, అ. భా. కాం. కార్యవర్గ సభ్యులవుటచేతను ఈ ప్రాంత విషయముల ఎరుక నిమిత్తము చెప్పిరి.

కాని శ్రీ అసఫాలీగారు మాత్రము శ్రీ దాసుగారి ఆంధ్రరాష్ట్రి ప్రస్తావనను అవిధముగ గాక అతిప్రాముఖ్యమైన అంశముగ ఎంచి సభికులకు ఆంధ్రరాష్ట్రివిషయమున, భాషాప్రయుక్తరాష్ట్రి నిర్మాణ విషయమున కొంత అనవసర ఉపన్యాసమునే చేసిరని చెప్పవలసియున్నది. భాషాప్రయుక్తరాష్ట్రి సిద్ధాంతమును కాంగ్రెసు ఇదివరకే అంగీకరించియున్నదనీ, అనీ కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికయందు జాతీయ నిర్మాణ పథకమునందు కూడ వెల్లడింపబడియున్నదనీ ఆయన చెప్పిన సమయమునకు తగినట్లుగనుండెడిది. కాంగ్రెసు కార్యవర్గసభ్యుడుగ అంతకన్న చెప్పవలసినది కాదు. కాని అంతకుమించి చెప్పిరి.

కాంగ్రెసు ఎన్నిక ప్రణాళిక భావిభారత రాజ్యాంగ స్వరూపము రాష్ట్రముల ఇచ్ఛతో కూడిన ఫెడరలు సమాఖ్యగ నుండునని, భాషాప్రయుక్త సూత్రమునను సరించి రాష్ట్రి ఏర్పాటు జరుగునని చెప్పినప్పటికీ, ఆ రెండూ ముందు ఏ విధముగ జరుగునో తాము చెప్పలేమనిరి. అంతటితో ఊరుకొనిన వారి అశక్తతను అంగీకరించవచ్చును!

కాని అంతటితో ఊరుకొనక భాషాప్రయుక్త రాష్ట్రములను గురించి, అతిగా భావన చేయవద్దనీ, రాష్ట్రిస్వాతంత్ర్యమునకు మించిన స్వతంత్రము కోరకూడదనీ వీటి విషయములలో కేవలము అభిమాన దృష్టి కాక, సమంజసమైన దృక్పథమును కూడ ప్రదర్శించవలెననిరి. ఆత్మప్రయోజన ఆసక్తి కూడ, బుద్ధిమంతమై యుండవలెననిరి. ఈ సులక్షణములతో కూడినదన్నట్లు ఒక పద్ధతిని వర్ణించిరి. ఆంధ్రప్రాంతము, తన రాష్ట్రిస్వాతంత్ర్య సరిహద్దులతో ఉన్నప్పటికీ, రాజధానిలోని తమిళనాడు మొదలైన ఇతర ప్రాంతములతో చేరిన ప్రాంతీయ ఫెడరేషనుగా ఏర్పడవలెననిరి. అలా ఏర్పడిన పరస్పర అభివృద్ధికి, వారివారిసంపదను ఉపయోగించుకొనుటకు వీలుగానుండుటే గాక, సమన్వయ సూత్రములతో నిర్మాణమునకు అభివృద్ధికి వీలని, "అందుకనే, నేను, ప్రత్యేక రాష్ట్రనిర్మాణమునకు అతిగా ప్రాముఖ్యము ఇవ్వవద్దంటున్నాను." అని చెప్పిరి.

భాషాప్రయుక్తరాష్ట్రి ఉద్యమ ఆదర్శముగాని, ఆంధ్ర రాష్ట్రి ఉద్యమ ఆదర్శముగాని అసఫాలీగారికి కించిత్తుకూడ బోధపడియుండక పోవుటేగాక, వాటి ప్రాథమిక సిద్ధాంతములు కూడ అవగాహన కాలేదని వారి ఈ సూక్తులు విస్పష్టము చేయుచున్నవి. లేని యెడల రాష్ట్రి స్వాతంత్ర్యమునకు మించి కోరకూడదని సలహా ఇచ్చియుండరు. దేశ విభజనను కోరినవారికి ఈ సలహా ఇచ్చియుండిన అర్థమున్నదిగాని, భాషారాష్ట్రిమును గురించి అడిగినవారికి ఈ విధముగ చెప్పుటలో అర్థములేదు. ప్రాంతీయ ప్రకృతి సంపద ననుసరించి, ఉత్పత్తి పథకములుండిన, యావద్భారత దేశము ఆర్థికముగా సమతోలనములో అభివృద్ధిచెందకలదు. ఈ సిద్ధాంతమును ప్రస్తుత భారత ప్రభుత్వము, నెహ్రూగారి అధిపత్యమున జరుగుచున్న నిర్మాణ పథక సంఘము, తదితర ఆర్థిక శాస్త్రప్రముఖులు, తమ నిర్మాణ నివేదికలందు అంగీకరించిరి. కాని, రాష్ట్రి స్వాతంత్ర్యముండి, తిరిగి ప్రాంతీయ ఫెడరేషను ఉండవలెనను సూచన బోధపడుటలేదు. నిర్మాణ పథక రచనలోనూ, ఉత్పత్తి కేంద్ర ప్రదేశ నిర్ణయములోనూ. ప్రాంతీయ సమన్వయ దృక్పథముండుట వేరు. కొన్ని ప్రాంతములు ఫెడరేషనుగా ఏర్పడుట వేరు. శ్రీ అసఫాలీగారి పథకము, భాషాప్రయుక్తరాష్ట్రి ప్రయోజనమును పూర్తిగ రద్దు చేసి, రాష్ట్రి నిర్మాణమువల్ల లభించే స్వాతంత్ర్యమును, ప్రాంతీయ ఫెడరేషను ద్వారా కూలద్రోయగలదు. సింహద్వారమున నుండి వచ్చినది దొడ్డి దోవను పోవుచున్నది. ఇపుడు, జిల్లాలకు, గ్రామములకు ఉన్న స్వాతంత్ర్యము అపుడు రాష్ట్రములకు ప్రాంతీయ ఫెడరేషనులో ఉండగలదు.

జిల్లాకు, గ్రామమునకు, రాష్ట్రిమునకు ఒకే విధమైన స్వాతంత్ర్యముండవలెననిన ఇప్పటి స్థితితోనే తృప్తిపడి ప్రత్యేక రాష్ట్రి ప్రసక్తి అనవసర మన వచ్చును గదా? ద్రావిడ ప్రాంతములన్నియూ, కూడి ఫెడరేషనుగా ఏర్పడి, ఏకలిపి యుండవలెనను వారి సిద్ధాంతములను విని శ్రీ అసఫాలీగారు తమ అభిప్రాయములను వెల్లడించినట్లున్నది. అంతేగాని భాషాప్రయుక్త రాష్ట్రి సిద్ధాంతాదర్శములను గ్రహించలేదు. భావి భారత రాజ్యాంగము రాష్ట్రముల ఇచ్ఛతోకూడిన ఫెడరలు సమాఖ్యగనుండి, రాష్ట్రములకు రెసిడ్యుయరీ హక్కులుండవలెనను తీర్మానమును ఆమోదించిన కాంగ్రెసు కార్యవర్గసభ్యులు ఈ విధముగా మాట్లాడుట ఆశ్చర్యముగ కనుపడక మానదు.

ప్రాంతీయసమాఖ్యఅనగా జిన్నాగారనుచున్న పాకిస్థాన్ లోని సమాఖ్య అని వారి ఉద్దేశమేమో తెలియదు.

లోకశాంతి నిలవదు

(1 వ పేజీ తరువాయి)

ప్రాబల్యం అసంభవమేలాగు చూడవలసి ఉంటుంది. ప్రాచ్యలోకం, చీనా ఇండియా దేశాలు, యీ చీనా-హిందూ కల్చరల్ సొసైటీ యిదే పాశ్చాత్యపాశ్చాత్యలోకము దాని ఉన్నతాదర్శాలకు తగ్గట్టు జీవించులాగున నేర్పవలసి ఉన్నదని నెహ్రూ విశదపరచాడు.

చాంగ్కైషేకు శాంతి నికేతన మందలి చీనా భవనం పెంచి కట్టడానికై 20 వేల రూపాయిలు దానంచేశాడని సభలో వెల్లడించారు.

జవాహర్లాల్ నెహ్రూ యిట నుండి బర్మాకు వెళ్ళాడు.

విదేశాల రాజ్యాధికారం అంతమైతేనే ఏషియాకు శాంతి

ఇండియాలీగుసభలో ఉపన్యాసాలు

లండన్, డిసెంబరు 23: విదేశాల రాజ్యాధికారాన్ని పూర్తిగా విలుప్తంచేస్తేనే ఏషియాఖండంలో శాంతి సాధించవానని ఇండియాలీగు కేంద్రసంఘాధ్యక్షుడు పి. సి. భండారిగారు నేడు లీగుచేసిన అగత్యసభలో ఉపన్యసిస్తూ వెల్లడించారు. లండన్ నుంచి, శాఖాసంఘాలనుంచీ సుమారు నూరుమంది భారతీయ ప్రతినిధులు వచ్చారు. లీగుకార్యదర్శి మీనన్ గారు ప్రతినిధులకు సత్కారం చెప్పారు.

కాంగ్రెసంలేక, భారతదేశ సంపూర్ణస్వాతంత్ర్యమంలేక గల తాత్పర్యభావాన్ని తిరిగి రూఢిపరచటానికే యీ మహాసభ జరుపుతున్నదని భండారీగారిలా చెప్పారు. ప్రపంచయుద్ధంవలన భారతావనికేగాని, ఏషియాఖండానికే శాంతి లభించలేదు. విదేశాల రాజ్యాధికారాన్ని లుప్తంచేస్తేనే ఏషియాకు శాంతిచిక్కుతుంది. బ్రిటిషు సోషలిస్టుప్రభుత్వం చర్చిలమెరీలుగీచిన గీటుదాటలేదు. ఇటీవలి ప్రకటనవల్ల భారతరాజకీయస్థితి యింకా చెడుతోంది. ఆహింసాభావాన్ని విచారించే అధికారం బ్రిటన్ కిలేదు. భారతదేశంలో బ్రిటన్ అధికారాన్ని మేము నిరాకరిస్తున్నామని భండారీ చెప్పాడు.

ఆరు తీర్మానాలు యేకగ్రీవంగా ఆమోదించబడినవి. వాటిలో మొదటిది శ. ఎస్. మ్వెంకరుగారు ప్రతిపాదిస్తూ భారతదేశంలో యెన్నికలు నిర్బంధ పరిస్థితిలో జరుగుతున్నవన్నాడు. జావాలో బ్రిటిషు సిపాయిలు నాజీల్లాగా ప్రవర్తిస్తున్నారన్నాడు. భారతదేశంలో బ్రిటిషుపరిపాలనను ఖండించాడు.

భారతస్వాతంత్ర్యము, రాజకీయఖైదీలు, ఇండోనీషియా ఇండోచీనాలలో బ్రిటిషువారి జోక్యము, భారతసిపాయీల ప్రయోగము, ఆహింసాభోజ, పౌరస్వేచ్ఛ మున్నగు విషయాలను గురించి సభవారు తీర్మానాలు చేశారు. కలకత్తాలోను యితరత్రా జరిగిన కాల్పుల సందర్భములో అధికార్ల ప్రవర్తనగూర్చి విచారణ జరిపించాలని కోరారు.

ఎసెంబ్లీపార్టీ నాయకత్వం

బొంబాయి, డిసెంబరు 23: కాంగ్రెసు కార్యవర్గ సభ్యులుగ ఉన్నవారు కేంద్ర అసెంబ్లీపక్ష నాయకుడుగా ఉంటం వాంఛనీయంగాదనీ, డాక్టర్ జి. వి. దేశముఖ్ గారు ఒక ప్రకటన చేస్తున్నారు. కాంగ్రెసుపార్టీ అధికారవర్గానికి చెందినవారు ప్రభుత్వం ఏర్పాటుచేయు వివిధ ఉపసంఘముల సభ్యత్వమును అంగీకరింపరాదనికూడా ఈయన అంటున్నారు.

బటేవియాలో అతివాదుల విజృంభణ

క్రమాత్‌లో కాల్పులు

బ్రిటిష్ విధానంలో మార్పేమీ లేదు

బటేవియా, డిసెంబరు 23: రాయిటర్ ప్రత్యేకవిలేఖరి నోయెల్‌బర్లే ఇలా వ్రాస్తున్నాడు:-

బటేవియా దక్షిణ సరిహద్దుల్లో ఉన్న క్రమాత్ ఇటీవల సంక్షోభకేంద్రంగా పరిణమించింది. క్రమాత్‌లో మిత్రమండలి వారు ఆసుపత్రిగా ఉపయోగిస్తున్న ఒక కట్టడంమీదికి నేడు ఇండోనీషియా అతివాదులు పక్కనున్న ఒక బిల్డింగులోంచి చిన్నరకపు తుపాకులతో పేల్పులుప్రారంభించారు; భారతసేనకు చెందిన ఒక పాటియాలాదళము ఆసుపత్రి, ఖాళీ చేయించడం ప్రారంభించింది; దాడి ప్రారంభమైన మూడుగంటలలో ఆసుపత్రి ఉద్యోగస్థులకు రోగులకు మొత్తంమీద 9 మందికి ప్రమాదాలు తటస్థించినవి. ఆసుపత్రి అంతా తుపాకి గుళ్లు, చేబాంబు ముక్కలమయమై పోయింది. బ్రిటిషు సైనికులకు వార్త అందించవలననే ఉద్దేశ్యంతో ఒక రోగి ఆసుపత్రి నుంచి బైటికి అడుగుపెట్టగానే తుపాకిగుండులతగిలి మరణించాడు; వంటింట్లో ఒక చేబాంబుపడి ఆసుపత్రి పనివాళ్లు ఇద్దరు చనిపోయినారు. ఈ ఆసుపత్రిలో ఒక గదిలోకి తుపాకిగుళ్లు కుంభవృష్టిగా కురిసినవి. రోగులు ప్రాణాలు కాపాడుకోడానికై పక్కలకింద దాక్కొన్నారు. నిన్న ఆర్. ఏ. ఎఫ్‌కు చెందిన నలుగురు సైనికులను ఇండోనీషియన్లు దొంగచాటుగా పట్టి వధచేసిన క్రమాత్ రోడ్డు పరిసరాల్లో భారత సైనికులు నేడు, గస్తీ తిరిగి 4 గురు ఇండోనీషియన్లను ఎరెస్టు చేశారు; కొన్ని చిన్నరకపు ఆయుధాలు కూడా చేజిక్కినవి. క్రమాత్ రోడ్డున ఉన్న అనేక పెద్దపెద్ద ఇళ్లపైన ఇపుడు ఎఱుపు, తెలుపు రంగుల ఇండోనీషియా పతాకలు ఎగుళ్తున్నవి; అందుచేత మిత్రమండలి సేనలకు ఈరోడ్డు 'సిద్ధప్రదేశము'గా (బౌట్ ఆఫ్ బౌండ్,) ప్రకటింపబడినది.

మొన్న మొన్నటివరకు బటేవియాలోని చైనీయులు తమ ఇళ్లమీద దుకాణాల మీద చైనాజాతీయ జెండాలు ఎగురవేస్తూ వచ్చారు; కాని ఇండోనీషియుల 'బెదిరింపులకు భయపడి వారు యిప్పుడు క్రమంగా జండాలను తీసివేయడం ప్రారంభించారు.

తూర్పు జావాలో ఉన్న జపానీయులను నిరస్త్రుల నొనర్చే పనిలో ఇండోనీషియా శాంతి రక్షణదళమువారు తోడ్పడగలరని ఇండోనీషియా ప్రధాని డా॥ షారీర్ చేసిన ప్రకటన గూర్చి ప్రస్తావిస్తూ డా॥ షారీర్ చేసే అన్ని ప్రతిపాదనలకు శ్రద్ధచూపుతామని మిత్రమండలి కార్యాలయాధికారి ఒకడు అన్నాడు.

బ్రిటిష్ వశంలో లేని ప్రదేశాలనుంచి అక్కడ ఉన్న మిత్రమండలివారి యుద్ధఖైదీలను, నిర్బంధితులను, జపానీయులను ఖాళీచేయించే పనిలో శాంతిరక్షణ దళమువారు తోడ్పడేవిషయమై అంగీకారం కుదరినదనీ, కాని సవివరంగా ఏర్పాటేమీ చేసుకోలేదని ఆ అధికారి తెలియజేశాడు. బ్రిటిషువారు ఈరకంగా శాంతిరక్షణ దళంతో ఒడంబడినందువల్ల, బ్రిటిషు విధానంలో మార్పేమీ కలిగిందనుకోరాదని ఆ అధికారి నొక్కి చెప్పాడు.

జపానీయులు చాలవరకు అందరు నిరస్త్రులుగానే ఉండవంచేత వారిని ఖాళీ చేయించే విషయంలో దచ్చివారు కూడా జోక్యంచేసుకోవడ మనవసరమని బ్రిటిషువారి అభిప్రాయంగా ఒక అధికారి వెల్లడించినట్లు రెదర్లాండ్స్ వార్తాసంస్థ ద్వారా తెలియుచున్నది.

అమెరికా ప్రమేయం

లండన్, డిసెంబరు 20: ఇండోనీషియా పరిస్థితులయెడ తన ఆందోళనను తెలుపుతూ అమెరికా ప్రభుత్వమిటీవల గావించిన ప్రకటనమునకు వాషింగ్టన్‌లోని అమెరికారాయబారి హోలిఫాక్సు కారణం అని, గ్లోబ్ విలేఖరి వ్రాస్తున్నాడు. జావాలోని జపాన్ సేనను నిరాయుధంచేయుట, అచటి మిత్రయుద్ధఖైదీల వారివారి దేశములకు పంపివేయుట, ఇంతవరకు బ్రిటన్ బాధ్యతగానే ఉంటున్నది. అచటి బ్రిటిషు విధానమును అమెరికను పత్రికలు తీవ్రంగా విమర్శించుచూ వచ్చినవి. అందుచేత హోలిఫాక్సు అమెరికను అధికారులు కలుసుకొని మిత్రసేనా పతుల నిర్ణయానుసారం బ్రిటన్ జావాలో ఈ బాధ్యతను అంగీకరించినదని విస్పష్టం చేయుమని కోరినాడు.

ఇండోనీషియా గూర్చి ఇంగ్లండు దచ్చి సంప్రదింపు

లండన్, డిసెంబరు 23: సండేటైమ్సు నేడిలా ప్రకటించినది: ప్రధాని అట్లీ మరికొందరు మంత్రులును దచ్చిప్రధాని డా॥ షెహ్రీర్‌హార్న్, విదేశమంత్రి డా॥ జె॥ హెచ్. లోగెమన్ డా॥ హ్యూబర్టస్ వాన్‌మూక్ మొదలైనవారు లండన్లో మంగళవారంనాడు సంభాషణలు ప్రారంభింపనున్నారు. ఈ సంభాషణల ఫలితంగా, మిత్రమండలివారి ఇండోనీషియా విభాగానికి సంబంధించి, అనేక ముఖ్య నిర్ణయములు జరుగవచ్చును. డా॥ వాన్‌మూక్ ఇండోనీషియాలో దచ్చివిధానానికి ఒక నిర్దిష్ట పంథానేర్పరుచుటకై హాలెండులో పూనికొని పనిచేశాడు. ఇండోనీషియా సమస్యను విశాలమైన సమకార దృష్టితో పరీక్షించి ఒకశాంతియుత పరిష్కార విధానాన్ని నిర్ణయించుకొని ఇండీస్ వచ్చినవెంటనే వాన్‌మూక్ దానిని అమలుజరుపవచ్చునని అనుకుంటున్నారు.

ఇండియా అంగీకారం

(1-వ పేజీ తరువాయి)

కొత్త అసెంబ్లీ సమావేశం అవుతూ ఉండగానే ప్రభుత్వం ఇందు విషయమై సభామోదమును పొందుటకు ప్రయత్నించుననీ, సభ సభ్యత్వ మవసరము లేదని తలంచిన, ఎట్టికష్టయూ లేకనే, ఏవిధమైన నోటీసు ఇవ్వకనే ఉపసంహరించుకొన వీలున్నదనీ ప్రభుత్వ ప్రకటనము చెప్తూ ఉంది.

'వాణిజ్య సంస్థల యభిప్రాయములను ఇతర అనధికార సంస్థల యభిప్రాయములను ప్రభుత్వం తెలుసుకున్నది. అందరూ భారతదేశం బ్రిటన్‌పుస్న పత్రనును అంగీకరించుటే మంచిదని తెలిపినికి అని కూడా ఈ ప్రకటన వల్లడించింది.

జాతీయఅంతర్జాతీయముల సమన్వయము

శాంతినికేతన కృషినిగూర్చి నెహ్రూ హర్షము

శాంతినికేతనం, డిసెంబరు 23: మానవలోక మహోపకారానికై జాతీయ అంతర్జాతీయ శక్తులను మేళవించడమెలాగన్నదే భారతదేశానికీ, యీ యుగానికీ సంబంధించిన పెద్ద సమస్యల్లో ఒకటిగా ఉందని పండిత జవహర్‌లాల్ నెహ్రూ నేడు విశ్వభారతి వార్షిక సభాధ్యక్షత వహించి ఉపన్యసిస్తూ చెప్పారు.

జాతీయత అనేది కేవలంగా దూరదృష్టి సంకుచిత పరచేదిగా ఉంటుంది. వేళ్లు తన్నుకోకుండా అస్పష్టముగా నుండే అంతర్జాతీయత గాలిపోగు తప్ప మరేమీ కాదని నెహ్రూ యిలా తెలిపాడు: యథార్థంగా సంకట సమయం సంప్రాప్తమైనప్పుడు అంతర్జాతీయత కావలెనంటూ గొంతెత్తి చెప్పే పాటక జనబాహుళ్యమున్న దేశాలకుకూడా జాతీయతే ప్రబలమై యుంటుంది. రెండో ప్రపంచ యుద్ధం నుంచి విశదమై తెలిసినగుణపాఠమిదే. శాంతినికేతనం యీ రెంటినీ సమన్వయం చేయాలని ప్రయత్నిస్తున్నది. సమన్వయమార్గం సాధ్యం కాదని కాదు. కాకపోయినా సరైన సమాధానం కోసం వెతుకులాడటమూ, కొంతవరకూ సఫలవటమూ గొప్ప సంగతేననుకుంటున్నాను.

"పాతకొత్తలను, భూతభవిష్యత్తమానములను మేలు కలయికగా ఏకపరచట మెలాగన్నది నేటి ప్రపంచానికి మరొక సమస్యగా తోస్తున్నది. అదలా ఉండగా మనుష్యుడి జీవితంలో బాహ్యాభ్యంతరాలను పొందికగా సర్దుకోవలసిన సమస్య ఒకటున్నది. అలా సర్దుబాటు కుదరకపోతే మేళవింపు, యుక్తత, సులువైన తూకం అసంభవ మౌను. శాంతి నికేతనంలో యీ మూడు ప్రశ్నలను అన్వేషిస్తున్నందుకు సంతోషం.

"గురుదేవ రవీంద్రుని హృత్కమలాలను, చైతన్యవంతంగా ఆయన లక్ష్యాలను గ్రహించి శాంతి నికేతనవాసులు తమ కార్యకలాపములో యెంతవరకు అనుసరించ గలిగారన్నదే నిజమైన ప్రశ్న. ఇక్కడికి కొద్ది సేపైనా రాగలగటం సుకృతం. చోద్యమైన వ్యత్యస్త జీవితం పధి గిర్దిబ్బమై అటూ యిటూ విసరబడే నాకు శాంతినికేతనం సర్వదా శాంతి మందిరమై తోస్తుంది. నేను జీవించి సంచరించే రాజకీయ రొదారిలో నాకు శాంతి నికేతనం శాద్వల భూమిగా గోచరిస్తుంది.

అధ్యయనం సమాప్తిచేసి పట్టభద్రులైన 30 మంది విద్యార్థుల సద్దేశించి మాట్లాడుతూ బైటకు పోయే మీరు మీయందు నిలవియున్న ఆదర్శాలను సదా స్మరించాలి. మీ రెక్కడ ఉన్నా విశ్వభారతి సందేశాన్ని, గురుదేవుని సందేశాన్ని వినిపించటం మీ విధియని నెహ్రూ వారి నుద్బోధించాడు.

అంతట నెహ్రూ వెళ్లిపోయాడు. అనంతరం సంస్థ వ్యవహారానికి సంబంధించిన సభ యస్. ఆర్. దాసుగారధ్యక్షతన జరిగింది. సుభాస్ బోసు, లోలాం, రాతెన్‌స్టీన్‌గారలను స్మరించారు. రథీంద్రనాథ ఠాకూరుగారిని తిరిగి కర్మ సచివునిగా యెన్నుకొన్నారు. ఉదయం విద్యార్థుల సభాధ్యక్షత వహిస్తూ యదునాథసర్కారుగారు రవీంద్రుని విద్యాలక్ష్యములను వివరించారు.

హెచ్. లోగెమన్ డా॥ హ్యూబర్టస్ వాన్‌మూక్ మొదలైనవారు లండన్లో మంగళవారంనాడు సంభాషణలు ప్రారంభింపనున్నారు. ఈ సంభాషణల ఫలితంగా, మిత్రమండలివారి ఇండోనీషియా విభాగానికి సంబంధించి, అనేక ముఖ్య నిర్ణయములు జరుగవచ్చును. డా॥ వాన్‌మూక్ ఇండోనీషియాలో దచ్చివిధానానికి ఒక నిర్దిష్ట పంథానేర్పరుచుటకై హాలెండులో పూనికొని పనిచేశాడు. ఇండోనీషియా సమస్యను విశాలమైన సమకార దృష్టితో పరీక్షించి ఒకశాంతియుత పరిష్కార విధానాన్ని నిర్ణయించుకొని ఇండీస్ వచ్చినవెంటనే వాన్‌మూక్ దానిని అమలుజరుపవచ్చునని అనుకుంటున్నారు.

"నేను అపజయాన్ని ఎన్నడూ ఒప్పుకోను"

శాంతి దౌత్యంపై అసఫాలీ అభిప్రాయం

కార్యసంఘానికి చెన్నపురినివేదిక పంపిస్తారు

డిసెంబరు, 23: "నేనిప్పుడూ అపజయాన్ని అంగీకరించను. మంచినే ఎప్పుడూ కోరుతూ ఉంటాను. నేను వ్యవసాయంలో చాలా జయాన్నే సాధించానను కుంటాను. సర్వ కార్యాల్లోనూ సామరస్యమే ప్రధాన రహస్యమని మద్రాసు కాంగ్రెసు వాదులు తమ దేశభక్తి, నిర్మాణశక్తులు గ్రహిస్తారని ఆశిస్తున్నాను" అని అసఫాలీగారు రాత్రి కామరాజు గారితో కన్నెమెరాకు వెళ్లి రెండుగంటలు మాట్లాడినీమిదట పత్రికా ప్రతినిధులు 'మీశాంతి దౌత్యం ఫలించిందా' అని అడ్డగా చెప్పారు. కామరాజుగారు తాము చెప్పదగిందేమీ లేదన్నారు.

తాము చెప్పవలసిందంతా బహిరంగ సభలోనే చెప్పేశామనీ, తమ నివేదికను పటేల్‌కు, కాంగ్రెసు కార్యసంఘం వారికీ తమ నివేదికను సమర్పిస్తామన్నారు. మొత్తానికి రాత్రిచేసిన యత్నాలుకూడా వృథా అయాయనీ, ఆయన శాంతిదౌత్యం విఫలమైందనీ చెప్పవచ్చు.

ఇవాళ 11-50 గం॥ లకు విమానంలో అసఫాలీగారు సికింద్రాబాద్ మీదుగా బొంబాయి వెళ్లారు.

విమానాశ్రయంలో వెంకట్రావుగారు చూశారు

చెన్నపురి, సెప్టెంబరు 24: ఆంధ్ర రాష్ట్రికాంగ్రెసుసంఘ కార్యదర్శి శ్రీకళా వెంకట్రావుగారు అసఫాలీగారిని కలుసుకోవటానికి నాడార్‌గారితో సహితంవిమానాశ్రయానికి వెళ్లారు. సి. రాజగోపాలాచారి, ప్రకాశం, భక్తవత్సలం, ముత్తురంగం ప్రభృతులు కన్నెమెరాకు వెళ్లి సాగనంపారు. నిన్న భారతీయ క్రైస్తవులువెళ్లి రాజగోపాలాచారి నాయకత్వం మాకు సరిపడదని అసఫాలీగారికి విన్నవించారు.

మధ్యప్రాచ్యంలో రష్యా ఎత్తులు

1 వ పేజీ తరువాయి

పోయి, ఆ రా

కావలెను

ఆంధ్రజిల్లాలలో మా కంపెనీ నిప్పు పెట్టెలనువిక్రయించుటకు ప్రతినిధులుకావలెను. వెంటనే ఇంగ్లీషులో వ్రాసికొనుడు. Sales Manager, Standard Match Industries Ltd. 78, Hundred Feet Road, Mysore City

వారుణ వృద్ధిపొందు ధరలనరికట్టుము

వృథా ఖర్చు చేయుకుము

భవిష్యత్తునకై ఇప్పుడే నిలువచేయుము

నేటి పెట్టుబడి మార్గములో ప్రశస్తమైనవి: ఇన్స్యూరెన్స్, కోఆపరేటివ్ సొసైటీలు, సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంట్లు, పోస్టు ఆఫీసు సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంట్లు,—అన్నిటికన్నా మంచిది—నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు, మరియు ప్రభుత్వపు బాండ్లు.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా సైన్సు డిపార్టుమెంటు వారిచే ప్రచురింపబడినది.

AAA259

మరణము

నా సోదరుడు శ్రీ పోపట్ లాల్ గోవర్ధన్ లాల్ (గోవర్ధన్ హాతీభాయ్ అండ్ కో., మట్టంచెరి, కొచ్చిన్) 1945 డిశంబరు 20 వ తేదీ గురువారము రాత్రి 8-15 గంటలకు గుండెజబ్బువల్ల కొచ్చిన్, మట్టంచేరిలోనివారి గృహమందు 43 యేండ్ల చిరుప్రాయములోనే, మరణించిరని తెలియజేయుటకు చింతిల్లుచున్నాను.

అమృతలాల్ గోవర్ధన్ లాలన్.

మదనకామేశ్వర లేహ్యం

ఇది రక్తవృద్ధినిచేయు విదివ్యగుణ వస్తువులచే తయారు చేయబడినది. మేహములు, నిర్బలత, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగు వాటిని బాపింపి, మంచిబలమును వీర్యపటుత్వమును కలిగించుటలో అద్భుతమయినది. అనేక వర్తిపితేట్లు గలవు. 2 డబ్బీలు రూ. 20 తులముల డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరు "జి")

డా॥ డబ్లియు. సి. రాయ్స్
రాయపిల్స్
పిచ్చిమొదలైన మెదడుజబ్బులకు

(రిజిస్టర్డు)

మీ తెమిన్సు నడుగుడు లేదా మాకు వ్రాయుడు:
S. C. ROY & CO.,
167-3, Cornwallis St., Calcutta

అర్జునబ్రాండ్ శిలాజిత్

కీళ్ల వాతము, తదితర శారీరక మానసిక వ్యాధులు కన్నిటికీ సాటిలేని చికిత్స. ఒక తులం ప్యాకెట్లలో అందంగా ప్యాకింగు చేయబడినది. 2 (2-28)

మిత్ర అండ్ కో లిమిటెడ్.,
అమృతసర్ (పంజాబ్).

వారి స్వేచ్ఛకు మూలరహస్యము

ధనికులయిండ్లలో పుట్టినదికాదు. తల్లిదండ్రులకు ఒక్కసారి పైనుంచి ధనపు సంచులు పడలేదు. వారిది సామాన్య జీవితము. కొన్నియేండ్లక్రిందట, అనుభవముగల ఒక యిన్సూరెన్సుయేజంటు సలహా ననుసరించి. వారు భవిష్యతుకు తగిన రక్షణదిట్టముగా ఎండోమెంటు పాలిసీలను తీసికొనిరి. అందువల్ల బిడ్డలకు సరియైనవిద్య, వివాహము, ప్రశాంతజీవనము యేర్పడుటకు అవకాశము కలిగెను. "సికాయిస్" పాలిసీలవల్ల వారికి రక్షణ యేర్పడినది. మా కొక కార్డు వ్రాయుడు. వివరములన్నీ మీకు తెలుపుతాము.

ఆకర్షణీయమైన షరతులపై యేజన్సీలకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్
ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.,
యెస్ప్లనేడ్, పోస్టు బాక్సు నెం. 182, జి. టి. మదరాసు.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly

ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు నెం. 61228 రిజిస్టర్డు నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పాను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వింటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

పాకిస్థాన్ కోరడం అర్థంలేని విషయం

రాజమండ్రిలో జాతీయ ముస్లిముల ఉపన్యాసము

రాజమండ్రి, డిసెంబరు 20: శ్రద్ధానందఘట్టంలో నిన్నసాయంత్రం రామచంద్రుని వెంకటప్పగారి అధ్యక్షతకింద బహిరంగసభ జరిగింది. తెన్నేటి విశ్వనాథం, గోపాలరెడ్డి, న్యాయపతి నారాయణమూర్తి, తట్టా రాఘవాచారి, కల్లూరి సుబ్బారావు, అబ్దుల్ సత్తార్, నసీరుల్లాఖాన్, వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారలు ప్రస్తుత రాజకీయపరిస్థితిని గురించి ప్రసంగించారు. తమ సర్వస్వాన్ని దేశసేవకై అర్పించిన త్యాగశీలురనే శాసనసభలకు అభ్యర్థులుగా నిలపాలని కోరారు.

కర్నూలువాస్తవ్యులు బియానీసాహెబుగారు జిన్నానాయకత్వాన్ని ముస్లిం లీగువైఖరిని ఖండించారు. జాతిద్వయ సిద్ధాంతాన్ని ఖండించారు. స్వయంనిర్ణయ సూత్రాన్ని కాంగ్రెస్ అంగీకరించింది కాబట్టి, ముస్లిముల రక్షణకు ఆసూత్రం చాలునని, పాకిస్థాన్ కావాలనడం అర్థంలేనిపని అనీకూడా బియానీగారు ప్రసంగించారు.

బెజవాడ వాస్తవ్యులు అబ్దుల్ సత్తార్ గారు ప్రసంగిస్తూ, మహమ్మదాలీ ఎప్పుడూ పాకిస్థాన్‌ను కోరలేదని చెప్పారు. హిందువులు 10 కోట్లమంది ముస్లిములపై జులుమును ప్రయోగిస్తారంటే తెలివితక్కువవారు మాత్రమే నమ్ముతారనీ, హిందువులు ముస్లిములను లొంగదీయరనీ నసీరుల్లాఖాన్ గారు అన్నారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర జాతీయ ముస్లిం కార్యవర్గసభ

రాష్ట్ర ఎన్నికలలో ముస్లిం స్థానాలకు పోటీ

రాజమండ్రి, డిసెంబరు 20: ఆంధ్రరాష్ట్ర జాతీయ ముస్లిం సంఘ కార్యవర్గ సభ డిసెంబరు 19-వ తేదీన జనాబ్ మహమ్మద్ గౌసుబేగ్ సాహెబ్‌గారి అధ్యక్షత కింద ఇక్కడ జరిగింది. కేరళ రాష్ట్ర నాయకుడైన అబ్దుల్ రహమాన్ గారి అకాల మరణానికి సంతాపం ప్రకటించారు. రానున్న 'రాష్ట్ర ఎన్నికలలో ఆంధ్రదేశంలో ప్రతి మహమ్మదీయ స్థానానికి జాతీయ ముస్లిం అభ్యర్థిని నిలపడానికి సభవారు తీర్మానించారు. ఈ సందర్భంలో తీవ్ర ప్రచారం చేయడానికి తీర్మానించారు. కార్యదర్శి గిలీబు సాహెబుగారు, తదితరులు సభలో పాల్గొన్నారు." (స్వ. వి.)

గుంటూరుజిల్లాముస్లింలీగ్ కలతలు

అఖిలభారత ముస్లింలీగు సభ్యులు, గుంటూరు ముస్లింలీగు కార్యదర్శి ఎం. ఏ. సలామ్ (బి. ఏ. బి. ఎల్.) గారు ఈ కింది ప్రకటన చేస్తున్నారు:

"చెన్నరాష్ట్ర ముస్లింలీగు ప్రచారకుల మా దేశం మదరాసులో జరుగుతుండగా, తాను (బహమీరా), తాను ఎన్నుకొన్న మరికొంతమంది కలసి కొన్ని సమస్యలను గురించి అఖిలభారత ముస్లింలీగు కార్యవర్గానికి తెలియజేయడానికిగాను ఢిల్లీ వెళ్లుతున్నామనీ బహమీగారు ప్రకటించారు. ఈ సమయమై గుంటూరుజిల్లా ముస్లింలీగు సభ్యులెవరితోను బహమీగారు సంప్రతించలేదని తెలుపుతున్నాను. బహమీగారు మరికొంతమంది స్వార్థపరులతో ఏదో గూడుపుఠాణీ చేశారని విజ్ఞప్తి చేస్తున్నాను. పైగా, రాష్ట్ర ముస్లింలీగువారు మదరాసులో సమావేశం జరపడానికి అధికారం ఇవ్వలేదని కూడా విచారించిన మీదట తెలుసుకోగలిగాను. గుంటూరుజిల్లా ముస్లింలీగుసభ్యులు రాష్ట్ర ముస్లింలీగునే పూర్తిగా బలపరుస్తున్నారు. రాష్ట్ర ముస్లింలీగు అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబుగారి యెడల గుంటూరు లీగు సభ్యులు పూర్తి విశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు. బహమీగారి వికృతచర్యలు అందరికీ తెలిసినవే. వీరికి గుంటూరులో ఏమాత్రం అండ లేదని నవాబ్‌జాదా లియాఖత్ గారికి కూడా తంతివార్త ఇచ్చారు. ఆ మాట కున్నట్లే బహమీగారికి ఆంధ్రదేశంలోనే ప్రాపకం లేదు.

తూ॥ గో॥ జిల్లా కిసాన్ వర్కర్ల సమావేశం

రాజమండ్రి, డిసెంబరు 20: తూర్పు గోదావరి జిల్లా కిసాన్ వర్కరుల సభ నిన్న సాయంత్రం స్థానిక కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో యన్. జి. రంగాగారి అధ్యక్షత కింద జరిగింది. కిసాన్ కాంగ్రెసు ఆశయాలను గురించి జి. వి. సుబ్బయ్యగారు ఉపన్యసించారు. జిల్లాలో కిసాన్ కాంగ్రెసు కమిటీలను ఏర్పాటు చేయడానికి సంఘాన్ని స్థాపించారు. (స్వ. వి.)

స్వరాజ్యాన్ని సాధించాలి

అసఫాలీ ప్రసంగం

చెన్నపురి, డిశంబరు 24: "నా శాంతి దౌత్య ఫలితాలగూర్చి బుద్ధిపూర్వకంగానే నేను ప్రస్తావించను. అందుకు కారణం ఇది మీకు సంబంధించిన సంగతి. నాకేమీ సంబంధించింది కాదు. (వినండి వినండి) నేనొక స్నేహమాత్రుణ్ణిగానే సలహానివ్వగలను. మీ నిర్ణయం మీరే చేసుకోవాలి. కాని బయటివారు మీపై నిర్ణయాన్ని తొయ్యలేరు. (వినండి వినండి) మీరు అంతా విద్యావంతులే కాకనికి కనిపించాలని నేనంతో ప్రార్థిస్తున్నాను. మనదేశంలో చాలా క్లిష్టావస్థలో ఉన్నామనీ విదేశీయులతోనే గాక ద్రోహులను స్వదేశీయులతో గూడా పోరాడవలసి ఉన్నదని మరవకండి" అని అసఫాలీగారు నిన్న సాయంత్రం ఆంధ్రతమిళ కాంగ్రెసుసంఘ అధ్యక్షుడైన శ్రీ ప్రకాశంగారి అధ్యక్షతన రాయపేట కాంగ్రెసుభవన ఆవరణలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

అసఫాలీగారు ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపనగూర్చి మాట్లాడినమీదట ప్లాసీ యుద్ధంతర్వాత భారతదేశంలోని అన్ని జాతులవారు, సిఖ్కులు, ముస్లింలు, హిందువులు కలిసి సలిపిన స్వాతంత్ర్య సమరమిదేననీ మనస్వశక్తిగల్గినే స్వరాజ్యం సంపాదించాలనీ, ఎన్నికలయ్యాక మన రాజ్యం మన ఇచ్ఛవచ్చినట్లే ఏలుకుంటూ ముగాని మరొకరిమాట వినేది లేదన్నారు. అప్పుడు వచ్చే రాష్ట్రీయ కేంద్రప్రభుత్వాలు స్వాతంత్ర్య సమరదుర్గాలు కావాలనీ, తాము వ్యాధిగ్రస్థులమై ఉన్నామనీ భారత స్వాతంత్ర్య ఆలాపనే చేస్తూనే అసువులు విసినాడాలని కోరుకుంటూ ఉంటామనీ ఆర్ద్ర హృదయులై చెప్పారు.

తమిళరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు నాడార్ గారు ఈ సభలో వెల్లివిరిసిన ఉత్సాహం మంతా స్వాతంత్ర్యార్తి అనీ అసఫాలీగారు తమశాంతి దౌత్యాన్ని గూర్చి ప్రస్తావించారనీ, రాష్ట్రం అన్ని మూలల నుంచీ ప్రజలు చెప్పిన రాయబారాలు విని రాష్ట్రస్థితిని ఆయన గ్రహించాడనీ, వాటన్నిటినీ సవ్యంగా యోచిస్తాడనటానికి తన కేమాత్రం సందేహం లేదనీ చెప్పారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ ప్రకాశం పంతులుగారు ఎన్నికల గూర్చి ప్రస్తావిస్తూ కేంద్ర శాసనసభలో నామినేటెడ్ సభ్యుడనేవాడు లేకుండా చెయ్యాలన్నారు. వైస్రాయి పరివారులుగా ఉన్న కార్యవర్గసభ్యులు ఉద్యోగాలు గూడా ఆరు నెలలలో అంతరించి పోవాలన్నారు. అసఫాలీగారు ఈ ఊరు వచ్చినప్పుడు ఆయన వ్యవహారం సర్దుగా నడుపుతామని తాము దూరంగా ఉన్నామన్నారు. ఇప్పటికే నాయకత్వాన్ని గూర్చి రాష్ట్రంలో అనేకకథలు వ్యాపిస్తున్నాయనీ, ఎన్నికలు జరిగేప్పుడు దానికోసం తగాదా పడకుండా ఉండాలనీ ఎన్నికలయ్యాక శాసనసభ్యులే ఎన్నుకుంటారనీ చెప్పారు. రాజమండ్రిలో తమ కార్యసంఘంలో ఏవో విభేదాలు వచ్చి తమకు కొంత చిక్కు వచ్చిందనీ అయితే తమ తగవు అసఫాలీగారిదగ్గరకు తీసుకుపోతే దన్నారు. కామరాజుగారంటే తమకు అధిక గౌరవం కలదనీ, ఏమీలేకుండా ఇతరులను ఆయన ఇబ్బందులు కల్గించేవాడు కాడనీ అన్నారు.

ఈ సమయంలో రాజాజీ ముఠావారు కొందరు రాజాజీకి జై అని కేకలువెయ్యగా అసఫాలీగారు లేచి ఉద్రేకం పనికిరాదనీ తాము ఆంధ్రుల కోసంగాని, అరవల కోసంగాని గాక భారతదేశ కోసం వచ్చామనీ; ప్రకాశంతరపు గాని, రాజగోపాలాచారి తరపు గాని రాలేదన్నారు. మీ ద్వేషాన్ని భారతద్వేషాన్ని అభిలషిస్తున్నామన్నారు.

శ్రీ ప్రకాశంగారు మాట్లాడుతూ తాము ఎవరినీ మనస్సులో పెట్టుకొని ఏమీ అనలేదనీ, స్వరాజ్యంకోసం 25 ఏళ్లుగా పాటుపడుతున్నామనీ, పదవులు కోరలేదనీ, ఎవరిమీద ద్వేషం పెట్టుకోలేదనీ చెప్పారు. ఉన్నతప్పులు చూపించి సామరస్య పరిష్కారంకోసం చూస్తామనీ, అయితే శిక్షణవిషయం ప్రతి కాంగ్రెసువాదీ గట్టిగా ఉండాలని తమ పట్టు అనీ, కామరాజుగారిని ప్రశంసిస్తే రాజగోపాలాచారిగారిని నిరసించినట్లు కాదనీ, ఎవరి మీదా తమకు ఏమీ లేదనీ చెప్పారు.

అజాద్ హింద్ ఫౌజ్ నిధికి సభలో కొన్ని నిధులు సమర్పించారు.

కంట్రోలు

మదరాసులోని డిస్ట్రిక్ట్ కంట్రోలరు జనరలు ఆఫ్ సివిలు సప్లయిసు ఆఫీసు, జిల్లాలలో నున్న సివిలు సప్లయిసు ఇన్‌స్పెక్టరుల ఆఫీసులు జనవరి 1 నుంచి మూసివేయబడును. కన్నూరు వస్తువుల విక్రయం గూర్చి, లాభాలు ధరల నిర్ణయం గూర్చి యికముందు యీ ఆఫీసరులకు బదులు, కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖవారికి వ్రాసుకోవాలి.

గాంధీజీ విప్లవవిధానంలోని విశిష్టత

విద్యార్థులకు ఆచార్య కృపలాని ఉద్బోధ

అహమ్మదాబాద్, డిసెంబర్ 22: నేటి సాయంత్రం సుజరాత్ కథియవాడ్ విద్యార్థి సమావేశం, ప్రారంభిస్తూ, కాంగ్రెసు కార్యదర్శి ఆచార్య జె. బి. కృపలాని ఇలా ఉపన్యసించాడు: ప్రభుత్వము స్వాయత్తం చేసుకోడానికై ముందుగా పాతప్రభుత్వాన్ని ధ్వంసంచేసి ఆతరువాతనే గాని స్వయంప్రభుత్వాన్ని నిర్మించుకోరు; ఇది మామూలు విప్లవాల్లోజరిగే పద్ధతి. కాని గాంధీజీ విప్లవవిధానంలో విధ్వంసము నిర్మాణముకూడా ఏకసమయాన నడుస్తూ ఉంటవి. ఇదే గాంధీజీ విప్లవమార్గంలోని విశిష్టత.

వెనుకటి సత్యాగ్రహోద్యమాలు సఫలం కాక పోవడానికి ప్రజల అస్వవస్థతే కారణమని చెప్పి కృపలాని ఇంకా ఇలా అన్నాడు:—ఆ. హింసా. భాజు సైనికులకు కాంగ్రెసు సాయితా ఇచ్చింది అంటే కాంగ్రెసు సిద్ధాంతాన్ని వీరనాడిందని కాదు అర్థము.

స్వార్థబుద్ధితో పనిచేసే ప్రత్యేకవర్గ సంస్థలు పనికిరావనీ, స్వాతంత్ర్యసాధనకై అందరూ కాంగ్రెస్‌లో చేరవలెననీ కృపాలిని విద్యార్థులకు విజ్ఞాపించాడు.

రాష్ట్రపతి ఆజాద్

తిరిగి వింధ్యాచల ప్రయాణము

లక్నో, డిసెంబరు 22: రాష్ట్రపతి మౌలానా ఆజాద్ తన ఆరోగ్యమును కూడదీసుకొనుటకై త్వరలోనే వింధ్యాచలము తిరిగి వెళ్లనున్నాడని లక్నోకు వచ్చిన వార్తలబట్టి తెలియుచున్నది.

ఆజాద్‌గారి ప్రస్తుత ఆరోగ్యస్థితికి బెంగాలు సరిపడటం లేదట. రాష్ట్రపతి ఇటీవల వింధ్యాచలంవెళ్లి అక్కడ కొంతకాలంపాటు ఉండివచ్చాడు. వింధ్యాచలంలో ఉండగా రాష్ట్రపతి ఆరోగ్యం కొంతవరకు బాగుపడ్డదనికూడా అన్నారు.

బ్లడ్ బాంకుకు

నెహ్రూ రక్తదానం

కలకత్తా, డిసెంబరు 22: కలకత్తా బ్లడ్ బాంకుకు నేడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రక్తదానం చేశాడు.

పండిట్‌జీ నేటి మధ్యాహ్నం గిరీష్ పార్కులో జరిగిన సమావేశానికి వెళ్లబోయేముందు డా॥ బి.సి. రాయ్ ఇంట్లో డా॥ డి. ఎన్. చటర్జీగారిచేత తన నెత్తురు తీయించి దానిని కలకత్తా రక్తనిధికి పంపించారు.

మైసూరు లాంపులు
ఇండియన్ ఎలెక్ట్రిక్ బల్బులు
శ్రేష్ఠతకు, మన్నికకు ప్రఖ్యాతి గాంచినది.
అన్నిచోట్ల అమ్మబడును. ఫోన్ నెం. 56 09
డిస్ట్రిబ్యూటర్లు:
ద్వారకనాథ్ ఏజెన్సీస్,
తిరువల్లిక్కేణి - మదరాసు.

ఏడురోజులలో ఆశ్చర్యకరంగా నవయౌవనం ప్రాప్తిస్తుంది. అయితే యీ ఏడు రోజులలోను అతిజాగ్రతగా నిగ్రహంతో వుండకపోతే, మందులోని మహిమ వ్యర్థం ఔతుంది. మొదటిరోజునే మీకు అద్భుతఫలితం కనిపిస్తుంది. మీరు దాన్ని భద్రపరుచుకుంటే, కొన్ని సంవత్సరాలవరకు యౌవనోత్సాహాలలో ఏ లోపమూ కలగదు. ఇవి రెండు మందులు. వీటికి "రిజువైన్" అని పేరు. మందు మొదటి మోతాదే అద్భుతంగా పనిచేసి, సంపూర్ణమైన మార్పుకలుగుతున్నదా అనిపిస్తుంది.

మొదటిరోజునుంచే, యీ ఔషధగుణం ఆశ్చర్యకరంగా పొందుతారు. ఎర్రని, స్వచ్ఛమైన రక్తం శరీరమంతటా ప్రవహించి, నూతనోత్సాహం, బలం కలుగుతవి. ఈ ఔషధం ఆరోగ్యవంతులుసేవిస్తే, చిరకాలం తమయౌవనం నిలుపుకోగలుగుతారు

పూరాకోర్సుకు మందు వెల రు. 5. పోస్టేజి 11 అణాలు అదనం.

ఈమందు ఆత్మనిగ్రహం సంపూర్ణంగా పాటిస్తామని వాగ్దానం చేసినవారికే పంపబడుతుంది. వివరములకు,

AKSIRI DAWAKHANA, (A. M.)
Kalan Mahal P. B. 41, DELHI.

మూలవ్యాధి పీడితుడు

మూలవ్యాధితో అనేకమంది బాధపడుతున్నారు. వారిలో మీరుగూడా కావచ్చు. "జిల్ బర్టు పైల్ గాన్" ఆసేమందు చాల మంచిది. లోపలికి తీసుకోవలెను. శ్రేష్ఠమయిన ఔషధమని అందరు కొనియాడినది. అవస్థగాని, యెక్కువఖర్చుగాని లేకుండ అది మీవ్యాధిని పోగొట్టును. ఏవయసులోనైనా యెటువంటి మూలవ్యాధినైనా, ఎంత కఠినమైనదైనా, ఎంతకాలంనుంచి బాధపెడుతున్నదైనా మూలవ్యాధిని యీమందు వెంటనే పోగొట్టును. ఇపుడే అమోఘమైన యీమందును వాడి శాశ్వతంగా యీ భయంకరవ్యాధినుండి విముక్తులుకండు. ఖరీదు రు. 10/- పోస్టేజి వేరు. ఇండియా అంతటను అమ్మబడును.

ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్, మదరాసు.



కాడలో ఉగ్రాణము

తనకు నివాసమైన భూమిలో వుండే నీరుల్లి ఆరోగ్యపు ఉగ్రాణము. వుల్లిమీద వుండే అనేకమైన పాయపొరలలో మనశరీరాని కవసరమైన గంధకము, యినుమునత్తువ కలిసివుండును. మరిన్నీ మనమరతినే పదార్థాన్నిగూడ నీరుల్లి రుచికరంగా చేస్తుంది.

వుల్లిగింజలు సెప్టెంబరునుంచి నవంబరు వరకు నాటుదురు. మార్చినుండి మేవరకు గడ్డలు త్రవ్వకమునకు సిద్ధమగును. అవి కొంచెము యిసుక పారుభూములలో మొలచును. ముఖ్యంగా గింజలు వేసిన తరువాత కొన్ని వారాలవరకు వాటిని జాగ్రతగా పోషించాలి. అప్పుడే, కర్షకునికి అవి మంచి ఆదాయాన్నిచ్చును. యకరానికి సగటున 162 మణుగులు పంటయగును.

వాటిని రవాణాచేయటానికి యెక్కువ రోడ్లు వున్నట్లయితే, యీ దేశంలో వుల్లి గడ్డలపంట ఎల్లప్పుడు మంచి లాభదాయకం. దేశప్రజలకు అమూల్యమైన ఆరోగ్యము చేకూర్చుతుంది.

ఎక్కువరోడ్లు వేయుటకు మేలైన పైరుపంట ఇలా దండించుటకు బర్తాషెల్‌వారిచే ప్రకటింప బడినది.

మంచిరోడ్లు దేశాభ్యుదయమునకు మార్గములు.

కావలెను

మా ఉత్తమ రకము సిగరెట్ల పొగాకు, గట్టం పొగాకు అమ్మటానికి ప్రతి సిటీలో, టౌనులో యేజంట్లు కావాలి. కాంపిల్లుకు, ఏజన్సీ షరతులకు వ్రాయండి. (2-101)

ORIENTAL TOBACCO CO.,
P. B. No. 190, CAWNPORE.



మిల్లు అద్దెకు వేలం వేయబడును

పాలకొలులో కాల్వపడ్డనున్న మా శ్రీ సీతారామాంజనేయ రైస్ మిల్లు అద్దెకు యిచ్చుటకు ది 6-1-1946 మధ్యాహ్నము గం. 2 లకు బహిరంగముగా పాట వేయబడును. మిల్లు చక్కని కండిషన్‌లో యున్నది. క్రొత్తగా యింజను హార్స్‌పవరు 60, 65 గల యింజను. పాట షరతులు పాటకాలమందు చెప్పబడును.

శ్రీ ఖాకొల్లు కామయ్య.
తాడికొండ రామారావు.
తాడికొండ వెంకటేశ్వర్లు.

మెండరు

ఎం అండ్ ఎస్. ఎం. రైల్వే

నార్తుయిస్టు లైనులో 88/7 మైలురాయి నెం 282 రు బ్రిడ్జిని 40 అడుగులు గలిగిన 17 స్పానులతో తిరిగి కట్టుటకు మద్రాసు, పర్కుటౌన్, ఎం. అండ్ ఎస్. ఎం రైల్వే చీఫ్ యింజనీరుగారిచే శీలువేసిన మెండరు తీసుకొనబడును.

ఈ పని మంచి పునాదితోను, సిమెంటు కాంక్రీటుతోను కట్టవలసియున్నది. కంట్రాక్టు మంజూరుచేసిన నెలరోజులలో పని ప్రారంభింపవలసియున్నది.

పూర్తివివరములతో మెండరు ఫారములు, మెండరుదారులకు ఇన్‌స్ట్రక్షన్స్, కంట్రాక్టు సాధారణ షరతులు, రేట్లు షెడ్యూలులవగైరా ఒక్కొకదానికి రు 10/-ల వంతున చెల్లించి చీఫ్ యింజనీర్ గారి నుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు యివ్వబడదు. ప్రతి మెండరుతోను రు 500/-లు డిపాజిటు చెల్లించవలెను. పనిని గురించిన భోగట్టా, మద్రాసు, బిల్డింగ్, యెగ్జిక్యూటివు యింజనీరుగారి ఆఫీసులో తెలిసికొనవచ్చును.

మెండర్ల మీద "నార్తు యిస్టులైను నెం 282 రు బ్రిడ్జి పునర్నిర్మాణము" అని వ్రాసి, చీఫ్ యింజనీరుకు 23-1-1946 తేది బుధవారము పగలు 12 గంటలకు దాటకుండ చేరునట్లు పంపుకొనవలెను.

ది పాపులర్ యింజనీరింగ్ కంపెని,

మిషనరీ మర్చంట్సు,

బెజవాడ.

ఆయిలు ఎక్సుపెల్లర్లు, శ్రేష్ఠమయిన ఎక్సుపెల్లరు స్పేరుపార్టులు, ఆయిల్ కేకును, పప్పును పాడిచేయుటకు మేలయిన డిశింటిగ్రేటర్లు, పిండిమరలు, నూనెగానుగలు, ఆముదపు ప్రెస్సులు, ఆయిలు ఫిల్టరుప్రెస్సులు, ఫిల్టరు క్లాతు, చెఱుకుగానుగలు మొదలగు అన్ని మిషనరీసామానులు సరసమగు ధరలకు సప్లయి చేయబడును.

వివరములకు ధరలకు పై చిరునామాకు వ్రాయండి.



ఫ్లోరీ లిమిటెడ్, బొంబాయి వారిచే ప్రచురింపబడినది.

ఫ్లోరీ స్నో

FL3 TEL

భారతదేశ అశాంతి

అర్థర్ మూర్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 22: 'స్టేట్స్‌మన్' (కలకత్తా) పత్రిక మాజీ సంపాదకుడున్నూ, ఇటీవల ఆగ్నేయ ఏషియా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరుగా నియమింపబడినటువంటివీన్నీ అర్థర్ మూర్, ఆ. హిం. ఫౌజు హిందూ ముస్లిం సమస్య గూర్చి పత్రికలకీ ప్రకటన విడుదల చేశాడు: సుభాస్‌బోస్, ఆ. హిం. ఫౌజు, ఆ. హిం. సర్కార్ లకు సంబంధించిన సత్యవిషయాలేమిటో ఇక్కడ గమనిద్దాము. సుభాస్‌బోసు ఎన్నిచెప్పినా 'క్విస్లింగ్' ఘట్టుకుకారు; అతడు దేశభక్తిపరాయణుడు. సుభాస్‌బోసు స్వశక్తి యొక్క పరిమితి గ్రహించక, ఇతరుల శక్తి సామర్థ్యములను సరిగా అంచనా వేయలేక విఫలుడైన ఒకమహాదేశభక్తుడని నిలకడమీద చరిత్రలో తేలగలదు.

సుభాసుబోసు తన రాజకీయ తత్వమును "ది ఇండియన్ స్ట్రగుల్" అనే పుస్తకంలో అసందిగ్ధంగా వివరీకరించాడు.

భారతదేశంలో బ్రిటిషు పరిపాలనకు అంత్యఘడియలు సమీపించినవని బోసుగ్రహించాడు. దేశంలో ఏకపక్షనియంతృత్వము స్థాపించి "మిలిటరీ క్రమశిక్షణ" అమలు జరపనిదే దేశమువిచ్ఛిన్నముకాకుండా సుసంబద్ధమై యుండదని బోసు హృదయపూర్వకంగా భావించాడు. దేశసంరక్షణార్థమై తానే నియంతకావలచాడు. భవిష్యత్ సమాజమును ఈ క్రిందివిధముగా వ్యవస్థాపించవలెనని బోసు వివరీకరించి యున్నాడు. 1. వ్యక్తి సంపూర్ణంగా సమాజానికి అధీనుడై ఉండవలయును. 2 పార్లమెంటరీ ప్రజాతంత్రమును రద్దుచేయవలెను. 3 అల్పసంఖ్యాకవర్గాలను నిర్దాక్షిణ్యంగా అణిమివేయవలెను.

ఇక ఆజాద్ హింద్ ఫౌజు విషయం. ఈ సేనలు ఆగ్నేయ ఏషియాలోని జపానీయ భారతసేనలు అని పిలువబడేవి.

భారతసేనలో సైనికులుగా ఉండి అనంతరం ఫౌజులో చేరినవారి సంఖ్య చాలా స్వల్పం. మిగిలినవారందరూ పౌరులుగా చేరినవారే. అందుచేత ఈ సుభాస్‌సేనకు యుద్ధరీత్యా ప్రాధాన్యం చాలా స్వల్పం. ఈ సేన యుద్ధంలో పోట్లాడింది చాలా తక్కువ. ఇక కాంగ్రెసు లీగు విషయం.

కాంగ్రెసు బోసులాగా ఎన్నడూ ఏకపక్షాధిపత్యం తలపెట్టలేదు; మైనారిటీలనెన్నడూ అణచివేయ దలచలేదు; అటువంటప్పుడు కాంగ్రెసు లీగుతో రాజీకి దిగరాదా! బ్రిటనులో బ్రహ్మాండమైన కార్మిక ప్రభుత్వం ఏర్పడటం ఇదే మొదటిసారి.

ఈ కార్మికప్రభుత్వము పరిపాలనా బాధ్యత అంతా భారతీయులకే అప్పగించడానికి కృతనిశ్చయమై యున్నది. భారతదేశానికి క్రొత్తరాజ్యాంగం తయారయేటప్పటికి రెండు మూడేళ్లు పట్టవచ్చును. ఈలోగా బ్రిటిష్ కార్మికప్రభుత్వము భారతదేశంలో ఈపనులు నిర్వహిస్తుందని ఆశిస్తున్నాను:—

(1) కార్మికవర్గాలను బలపరచడం.

(2) వయస్కులకు వోటు హక్కు ఇవ్వడం.

(3) బొగ్గుగని పరిశ్రమను ప్రభుత్వవశమొనర్చడం.

(4) బెంగాల్‌లో లార్డ్ కార్నవాలిస్ అమలుజరిపిన "శాశ్వత శిస్తు ఏర్పాట్లను" రద్దుచెయ్యడం.

బర్నసుద్దీన్ విచారణను ఎందుకు నిలుపు చేయరాదు?

లాహోరు, డిసెంబరు 22: భారత జాతీయసేనకు చెందిన కాప్టెన్ బర్నసుద్దీన్‌ను విచారణచేసేహక్కు కోర్టుమార్షల్‌కు లేదని లాహోర్ హైకోర్టులో ముద్దాయితరపున హేబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయబడింది.

దానిమీదటు లాహోర్ హైకోర్టు జడ్జి జస్టిస్ మొహమ్మద్ మునీర్, ఈ పిటిషన్ న్యాయహారం ఫైసల్ అయేవరకూ కాప్టెన్ బర్నసుద్దీన్ విచారణను ఎందుకు నిలుపులుచేయరాదో జనవరి 2-తేదీలోగా తెలుపవలసిందని కోర్టుమార్షల్ ప్రెసిడెంటుకు నోటీస్ జారీచేశారు.

పిటిషన్ హియరింగు జనవరి 14-కు వాయిదా వేయబడింది.

విచారణ ఆపుచేయవలెనను ఉత్తరవు

ఢిల్లీ, డిసెంబరు 20: జనవరి మూడవ తేదీవరకు సుబేదార్ సింగారాసింగు, జమేదరఫత్తే సింగుగారల కేసుల విచారణ ఆపుచేయవలసినదని ఢిల్లీ సభ జడ్జి సర్దార్ అటాపుల్లా గారు మూడవ భా. జా. సేనకోర్టు మార్షలు అధ్యక్షునికి, యితర సభ్యులకు ఉత్తరువులు జారీచేసిరి.

ఈయిద్దరి విచారణ జరుపరాదని పెట్టిన ఇంటరమ్ ఇంజంక్షను దరఖాస్తు సబ్‌జడ్జి యెదుట ఆనాడు విచారణకు వచ్చును. ముద్దాయిల తరఫు న్యాయవాది భూలాభాయ్ దేశాయిగారు పెట్టిన దరఖాస్తును పురస్కరించుకొని కోర్టువారు పైవిధముగా ఉత్తరువులు జారీచేసిరి. (అ. ప్రె.)

పక్కా జాతీయ వాదులు కండు

ముస్లిమ్ ఆఫీసరులకు పి. మధుర్‌గారి సలహా

ఢిల్లీ, డిసెంబరు 21: 'ప్రభుత్వోద్యోగములకు వచ్చిపెట్టి వెళ్లినతరువాత పక్కా జాతీయ మహమ్మదీయ వాదులు కండు' అని కొనుగోళ్ల కంట్రోలర్ ఆర్. పి. మధుర్ గారు తన శాఖయందలి కొంతమంది ముస్లిమ్ ఆఫీసర్లకు సలహానొసంగిరి. కొన్నాళ్ల క్రిందట వీరిని ఆయన తనగదికి ఆహ్వానించి యుండెను. కొద్దిరోజులలో ఈ ఆఫీసర్లను యిండ్లకు పంపివేసెదరు. 'కొద్దిరోజులలో మీగు నిరుద్యోగులయ్యెదరు. కనుక మీ దేశ స్వాతంత్ర్యమునకై పోరాడవలెను. పక్కా జాతీయవాదులగు మహమ్మదీయులు కావలెను' అని ఆయన వారిని ఉద్బోధించెను.

జిన్నాగారికి అవమానకరమగు విధమున ప్రసంగించినందులకు గత సంవత్సరము మధుర్ గారిని మందలించి యుండిరని పాఠకులకు జ్ఞాపకముండును. ఇందువిషయమై కేంద్ర ఎసెంబ్లీలో జయుద్దీన్ మహమ్మదుగారును, నవాబ్ జాదాలికాయ తాలీఖాన్ గారును ప్రశ్నలు వేసియుండిరి.

(యు. ప్రె.)

మైసూరు బియ్యం మన్నా

బెంగుళూరు డిసెంబరు 21 మైసూరు ప్రభుత్వం మద్రాసుకు బియ్యపు కోటా యివ్వ నంగీకరించిందన్నవార్త అసత్యమని మైసూరు ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయమై సంప్రదింపులు జరిగినమాట నిజమేగాని అంగీకారవార్త అబద్ధము. బియ్యం మైసూరునుంచి ఎగుమతి కానూ లేదు. ఎగుమతి చేసే ఆలోచనా లేదు.

సమ్మెలకు నోటీసు

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 19: సమ్మెలకు లాకౌట్లకు 14 రోజులు ముందుగా నోటీసివ్వాలని భారతరక్షణ చట్టంకింద జారీచేయబడిన ఉత్తరువు యుద్ధశాంతి సమయాల అవాంతరదశలోకూడా అమలులో ఉండేట్లు కాలపరిమితి పొడిగింపబడినదని ఇండియాప్రభుత్వమువారు ఒక ప్రకటన కావించిరి.

మలయా భారతీయుల సహాయనిధి కాలక్షేపాలు

చెన్నపట్నం, డిసెంబరు 23: మలయా భారతీయుల సహాయార్థం నిధిని పోగుచేసేందుకుగాను రిసైజాన్స్ థియేటర్ వారు ఇవ్వాళిటినుంచీ జనవరి 6 తేదీ వరకూ కాలక్షేపాలు ఏర్పాటుచేశారు.

ఆచార్య రంగా

మదరాసు, డిసెంబరు 23: కేంద్ర అసెంబ్లీ సభ్యులు ఆచార్య రంగాగారు నేడుదయం మెయిలులో ఇక్కడకు వచ్చారు. మధ్యాహ్నం అసఫాలీగారిని కలుసుకున్నారు. రేపుదయం తిరిగి నిడుబ్రోలు వెళతారు.

కత్తిపోటువల్ల స్త్రీ మరణం

తెనాలి, డిసెంబరు 21: మారిస్‌పేటలోని భోజన హోటలులోవున్న రామరత్నమ్మ అనే ఆమె కత్తితో పొడువబడి తెనాలి జనరల్ ఆసుపత్రిలో నిన్న సాయంకాలం మరణించింది. అడ్డమొచ్చిన ఆమె పెద్దతల్లికిగూడ కత్తిదెబ్బలుతగిలినవి. ఈ సందర్భంలో తెనాలి వాస్తవ్యుడు దాసరి వెంకటేశ్వర్లు అనే అతణ్ని పోలీసువారు అరెస్టుచేసి జైలులో వుంచారు. దర్యాప్తు జరుగుతున్నది. (స్వ. వి.)

గుంటూరుజిల్లాలో 1,25,000 కాంగ్రెస్ సభ్యులు

తెనాలి, డిసెంబరు 21: గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ ప్రాథమిక సభ్యులు సుమారు లక్షా 10 వేల మంది చేరారని తెలుస్తున్నది.

తెనాలి పట్టణ కాంగ్రెసులో ప్రాథమిక సభ్యులుగా 3,500 మంది చేరారు.

తెనాలి తాలూకా కాంగ్రెసులోచేరిన ప్రాథమిక సభ్యుల సంఖ్య 25,000.

కర్నూలుజిల్లా కాంగ్రెస్ ప్రచారకుల సభ

కర్నూలుజిల్లా కాంగ్రెసు ప్రచారకుల సమావేశం ఈనెల 30 వ తేదీన పట్టణ కాంగ్రెసుకమిటీ కార్యాలయంలో జరపడానికి నిశ్చయించారు. ఎన్నికలు, అభ్యర్థులు, రాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు అభ్యర్థులు, కాంగ్రెస్ నిర్మాణకార్యక్రమం మొదలైన విషయాలను గురించి చర్చిస్తారు.

సవరణ

క్రిందటి ఆదివారము పత్రికలో పట్టాభి గారికి పంపిన మొత్తము రు 1100-0-0 లగ ప్రచురణ అయినది. వారికి పంపినది 500-0-0 మాత్రము. అందుచేత మొత్తము నిధి వసూలు 40,408-10-8 మాత్రమే.

కొండజాతి ప్రజలు: నెహ్రూ ప్రకటన

ప్రొ॥ రంగాగారి హర్షం

(స్వకీయ విలేఖరి)

నిడుబ్రోలు, డిసెంబరు 22: అడవి జాతికి చెందిన ప్రజోద్ధరణ విషయమై పండిటు నెహ్రూచేసిన ప్రకటనను హర్షిస్తూ ఆచార్యరంగాగారు ఈ విధంగా తెలుపుతున్నారు:

"అడవిజాతులకు, కొండజాతులకు చెందిన ప్రజలు మనదేశంలో దాదాపు 3 కోట్ల 90 లక్షలమంది వున్నారు. వీరివిషయమై పండిటు నెహ్రూ అభివృద్ధిదాయకమైన వైఖరిని, సామాజికంగా ప్రయోజనకరమైన దృక్పథాన్ని ప్రకటించినందుకు హర్షిస్తున్నాను. ఈ దౌర్భాగ్య, పీడిత ప్రజల ప్రత్యేకావసరాలను పరిశీలించడానికి స్వతంత్రభారతప్రభుత్వంలో ప్రత్యేక శాఖ ఏర్పాటవుకుందనికూడా జవహర్లాల్ నెహ్రూ స్పష్టపరుస్తున్నాడు. వీరిని రాజకీయంగా, ఆర్థికంగా ఇతరప్రజలతో సమానప్రతిపత్తికి తీసుకురావడానికి దోహదం జరుగుతుందని సంప్రదాయసిద్ధమైన పంచాయతీపద్ధతులద్వారా ఆ తెగల పురోగమనాన్ని సాధిస్తామనికూడా నెహ్రూ ప్రకటించడం ముదావహమైన విషయమే. ఆయాజాతుల నివాసప్రాంతాలలోని వ్యావసాయిక, ఖనిజ పారిశ్రామిక సంపద విషయంలో దోపిడివిధానం సాగకుండా ఆయాజాతుల హక్కులను నిర్ణయించి, తగినరక్షణ ఏర్పాటు చేయడం చాలా ముఖ్యం." రంగాగారు కొండజాతిప్రజల సంఘాధ్యక్షుడు.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసువర్కర్ల సభ

ఏలూరు, డిసెంబరు 22: కొమ్మారెడ్డి సత్యనారాయణ, కల్లూరి సత్యనారాయణ ఇందుకూరి సత్యనారాయణరాజు, భోగరాజు కృష్ణమూర్తి, గద్దె కృష్ణమూర్తి గారలు ఈ కింది ప్రకటన చేస్తున్నారు: "పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ ప్రచారకుల సభ డిసెంబరు 29 న తేదీన విడదవోలులో జరపడానికి నిర్ణయమైంది. రాష్ట్ర పార్లమెంటరీబోర్డుకు ఈ జిల్లా ప్రాతినిధ్యం విషయమై ఈ సభలో నిర్ణయిస్తాం. ప్రత్యేకించి వ్యక్తిగతంగా ఆహ్వానాలు పంపడానికి వ్యవధిలేదు."

దేశీయవైద్యసంఘకార్యవర్గ సభ నిర్ణయాలు

తెనాలి, డిసెంబరు 20: ఆంధ్రరాష్ట్ర దేశీయవైద్యసంఘ కార్యవర్గ ముట్కిపూడి రామకోటీశ్వరరావుగారు ఈ కిందివిధంగా వ్రాస్తున్నారు:

ఆంధ్రరాష్ట్ర దేశీయవైద్యసంఘ (రిజిస్టర్) కార్యవర్గం నందివెలగులో ఈ 19 న సమావేశమైంది. డా॥ పసుమర్తి సూర్యప్రకాశరావుగారు అధ్యక్షతవహించారు. రానున్న రాష్ట్రశాసనసభల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికై తోడ్పడడానికి తీర్మానించారు. కేంద్ర ఇండియన్ బోర్డుకు అభ్యర్థులను ఎన్నుకోడానికి ఒక పార్లమెంటరీ బోర్డునుస్థాపించ నిర్ణయించారు. పార్లమెంటరీబోర్డు స్థాపన రానున్న కార్యవర్గ సమావేశంలో జరుగుతుంది.

తమకు పోటీ సంస్థలను లేవదీసి ఆయుర్వేదానికి అపకారంచేయ బూనుకుంటున్న వ్యక్తులచర్యలను ఖండించారు. బెజవాడలో ఈ 21,22 వ తేదీలన జరుగుతున్న ఆయుర్వేద కాంగ్రెస్ పోటీలనే రెచ్చగొట్టగలదని వీరు అభిప్రాయపడుతున్నారు. ఆయుర్వేద వైద్యులు, అభిమానులు ఇట్టి పోటీలకు చేయూత ఇవ్వరాదని తీర్మానించడమైనది.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 24:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టై గిడ్డంగులు) క్రొత్తరకం పెనిసెవప్పు డిటో ఆఫీసువెం 83-4-0 84-8-0 లోకల్ (ఇంగ్లీషు కొండి 500 పౌను గంది) 1-కి చెక్కుబడం పొట్టులేదు ఎక్సుపెల్లర్ (పేల్చుటాక్సుతో సహా) రు. 195 0-0 పెంకాయ మూట 38 పౌనుగండబ్బా 1-కి కొబ్బరి కాయలు (పిలోనురకం)

అముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు సర్ ఇంగ్లీషు కొండి 500 పౌనుబంగంది 200-0-0 ఆర్కెరు: కాస్టరు 50-14-10. 51-9 4.

బంగారు: పెంది: నేటి మధ్యాహ్నం 1 గంటకు వసరను 1-కి (పల్లంధర) 57-0-0 పెల్లంగాడు తులం 82 12-0. పీమవెంది తులం 100-కి (రెది) 136 0 0 తులం పెంది 1-కి 1 6 0

నూలుధరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-1-0. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 17-6-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 18-12-0. 80 నెం. బూడిదెరంగు(5పౌ)24-12-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20కి కంబోడియా (10 పౌ) 12 0 6 40 నెం. కామచేసు (10 పౌ) 17-6-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-6-0. 60 నెం. కొడాకు పుడబంకం (5పౌ) 18 12-0. 60 నెం. కొడ్సిన్ (5 పౌ) 18 12-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 24-12-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 32 4 0

ప్రకటన

ఇండియన్ ఎవాక్యుయిలను తిరిగిబర్మాకుపంపుట

రిజిస్ట్రేషన్ విధానము

తిరిగి బర్మాకు పోవలసిన ఇండియన్ ఎవాక్యుయీల రిజిస్ట్రేషను విషయమునను, ఐడెంటిటీ సర్టిఫికెట్లు నిచ్చు విషయమునను యీ క్రింది విధానమును గమనించవలెనని కోరుచున్నాము:—

ఎవాక్యుయీలు తాయున్న ప్రాంతములో నివసించి ఉన్న తహసీల్దారు ఎదుటగాని, సబ్ డివిజనల్ మేజస్ట్రేటు ఎదుటగాని, సర్కిల్ ఆఫీసరు ఎదుటగాని, రాష్ట్రీయ ప్రభుత్వములచే ఈ పనికిగాను నియమింపబడిన ఏ యితర ఆఫీసరు ఎదుటగాని హాజరయి, నిర్ణయించబడిన క్రమములో ఐడెంటిటీ సర్టిఫికేట్టు నిమిత్తము దరఖాస్తు పెట్టవలెను. దరఖాస్తుఫారములు పైన ఉదహరించబడిన ఉద్యోగస్తులవద్దనుంచి ఉచితముగా లభించును.

ధనసహాయము లభించని ఎవాక్యుయీలు తమ స్థితిగతులను తెలుపుటకు సాక్ష్యముగా ముందుగానే ఏర్పాటుచేయబడిన బాధ్యతగల ఎవాక్యుయీ ఉద్యోగి వద్దనుంచిగాని, ఒక ఉత్తరము; లేక బర్మాలో ఉద్యోగరీత్యాగాని, ఉద్యోగేతర రీత్యాగాని ప్రముఖస్థానములయందున్న ఏవ్యక్తి వద్దనుంచి అయినను ఒక ఉత్తరము, లేక, ఆ ప్రాంతములో బాగా ప్రసిద్ధుడయిన గౌరవనీయుడయిన ఏబర్మా ఎవాక్యుయీ వద్దనుంచి అయినా ఒక ఉత్తరము; లేక, సెంట్రల్ రెఫ్యూజీ ఆఫీసరు వద్దనుంచిగాని, ఆ జోనుయొక్క అసిస్టెంటు రెఫ్యూజీ ఆఫీసరు వద్దనుంచి ఒక సర్టిఫికెట్టు; లేక గ్రామాధికారి వద్దనుంచి ఒక సర్టిఫికెట్టు లేక, ఎవాక్యుయీగా తన స్థితిగతులను తెలుపు ఏదయినా ఇతర లిఖితముగాని తేవలెనని స్పష్టముగా కోరబడుచున్నారు. ఈ పనికి ఈ విధమయిన లిఖితములు ఒకటిగాని, అంతకు ఎక్కువగాని చాలును.

దరఖాస్తుదారు ఎవాక్యుయీ అని మేజస్ట్రేటు తృప్తిపడిన పిమ్మట ఐడెంటిటీ సర్టిఫికెట్టునిచ్చును. ఎవాక్యుయీలు ఐడెంటిటీ సర్టిఫికెట్లు తీసుకొని, అందుకు సంబంధించిన ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్సునద్దనుంచి వచ్చే 'ఎంబార్కేషన్ నోటీసు' కొరకు వేచి ఉండవలెను. ఈ ఎంబార్కేషన్ నోటీసులు 1946 సం॥ మార్చి, ఏప్రిలు నెలలకు పూర్వము ఈయబడవు.

ఈ స్కీము సందర్భములో ఎవాక్యుయీ అనగా యుద్ధ ఫలితముగాను, మరియు ఆ తర్వాత జరిగిన జపానువారి ఆ దేశపు ఆక్రమణ ఫలితముగాను బర్మాను తప్పనిసరిగా విడిచిపెట్టవలసి వచ్చిన ఏ వ్యక్తి అయినను; బర్మానివాసి అయివుండి యుద్ధప్రకటనకు పూర్వమే బర్మాను విడిచిపెట్టి, తిరిగి బర్మాకు మరలిపోవలసిన ఏ వ్యక్తి అయినను - ఇది యుద్ధము నిమిత్తముగాని, తర్వాత జరిగిన జపానువారి ఆ దేశపు ఆక్రమణ నిమిత్తముగాని కానియెడల - అని గ్రహించవలెను.

2) 18 ఏండ్ల వయస్సుకు పైబడిన పురుషులందరును, ప్రత్యేక ఫారములపై దరఖాస్తులు దాఖలుచేసి ప్రత్యేకముగా ఐడెంటిటీ సర్టిఫికెట్లును పొందవలెను. ఇతరులపై ఆధారపడియుండు, 18 ఏండ్ల వయస్సుకు లోబడిన పురుష ఎవాక్యుయీలు గాని, ఏ వయసువారైనను స్త్రీలు ఎవాక్యుయీలు గాని ప్రత్యేకముగా దరఖాస్తులు పెట్టి ప్రత్యేక ఐడెంటిటీ సర్టిఫికెట్లు తీసుకొనవలెను. ఎవరిపైనను ఆధారపడని స్త్రీలతో పోవలసియు వారిపై ఆధారపడి యున్నవారిని అట్టి స్త్రీల యొక్క దరఖాస్తులలోను, ఐడెంటిటీ సర్టిఫికెట్టులలోను చేర్చవలెను.

ఎవాక్యుయీలు చిన్న పాస్‌పోర్టు సైజు ఫోటోలను పొందగల స్థితిలో ఉన్నయెడల, అట్టి ఫోటోలను రెటిని, ఐడెంటిటీ సర్టిఫికెట్టుపై అంటించుటకు ఒక కాపీ, దరఖాస్తుఫారముపై అంటించుటకు ఒక కాపీ బాగులు చేయవలెను. ఇట్టి ఫోటోలను, అంటించు ఎవాక్యుయీల క్షేమము, అయితే, ఎవాక్యుయీ యీ ఖర్చును భరించలేని యెడల ఫోటోలు కావలెనను నిర్బంధము లేదు.

ఈ స్కీము ఇండియను ఎవాక్యుయీలకు మాత్రము అన్వయించును. బర్మీయులకు, ఆంగ్లో-బర్మీయులకు, ఆంగ్లో-ఇండియనులకు, బర్మా ప్రభుత్వపు నౌకరీలో ఉన్న ఇండియనులకు, మిగతవారికి బర్మా ప్రభుత్వమువారు సర్టిఫికెట్లు నిస్తారు. రిజిస్ట్రేషను 1945 సం॥ డిశంబరు 10 తేదీన ఆరంభమగును. 1946 సం॥ జనవరి నెల 31 తేదీన పూర్తిచేయబడును.

కామన్‌వెల్తు రిలేషన్స్ డిపార్టుమెంటు, గవర్నమెంటు ఆఫ్ ఇండియావారి ప్రకటన.

AAA 528



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.